సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 25 ఫిబ్రవరి 2024 : పేజీలు 14


## రాష్ట్ర ద్రోహి బిజెపి..వైకాపా, టీడీపీ, జనసేన బానిసలు

### ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** విభజనంతరం రాష్ట్రానికి బిజెపి తీరని అన్యాయం చేసిందని, రాష్ట్ర ద్రోహి బిజెపి అని, వైకాపా, టీడీపీ, జనసేనలు ఆ పార్టీకి కట్టుబానిసలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రానికిసంజీవిని లాంటి ప్రత్యేకహెూదా, రాయల సీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకీతిలోదకాలిచ్చింది. బిజెపి ప్రభుత్వమని తులసిరెడ్డి మండి పడ్డారు. అలాగేవిభజన చట్టంలోని అంశాలను అమలు చేయలేద న్నారు. బిజెపికిరాష్ట్రంలో ఏ మా త్రంబలం లేదని, అలాంటి బిజెపి ప్రాపకంకోసంప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేనలు

మిగతా 2లో

# టిడిపి రేసు గుర్రాలు



మాధవి రెడ్డి



బీటెక్ రవి



పుట్టా సుధాకర్‌యాదవ్



మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



నల్లారి కిషోర్ రెడ్డి



జయచంద్రారెడ్డి

- కడప,అన్నమయ్యలో ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థుల ప్రకటన
- ఇద్దరు కొత్త మొఖాలు నలుగురు పాత ముఖాలు
- రాయచోటిలో రాజుకున్న అసంతృప్తి చిచ్చు
- మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధపడ్డ రమేష్ రెడ్డి వర్గం
- పులివెందుల, మైదుకూరు, పీలేరులో పాత కాపులే
- కడప, తంబళ్లపల్లి, రాయచోటిలో కొత్త మొఖాలు
- మిగిలిన సీట్లు ప్రకటించకపోవడంపై అసంతృప్తి

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** 2024 ఎన్నికల్లో చావో రేవో లాంటి పరిస్థితుల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు కూటమి కట్టడం, గతంలో లేని విధంగా ముందుగానే అభ్యర్థులను ప్రక టించేందుకు చంద్రబాబు ముం దుకు రావడం తో టిడిపిలో ఆశా వహుల లిస్టు అన్ని నియోజక వర్గాలలోనూ భారీగానే ఉంది. శనివారం ప్రకటించిన లిస్టులో వచ్చిన టిడిపి అభ్యర్థులను చూస్తే కొంచెం ఇష్టం కొంచెం కష్టంగానే కనిపిస్తుంది. ఇందులో ఒకటి రెండు నియోజకవర్గాలలో టికెట్లు ఆశించే వ్యక్తులు భారీగానే ఉండడంతో అసంతృప్తి జ్వాలలు ఎగిరి పడుతున్నాయి. పీలేరు, మైదుకూరు, పులివెందులలో టిడిపి అభ్యర్థిత్వం ఆశించే వారు లేకపోవడంతో

మిగతా 2లో

టిడిపి జనసేన పోత్తులో భాగంగా శనివారం నాడు కడప అన్నమయ్య జిల్లాలో ఉమ్మడి అభ్యర్థులను టిడిపి జనసేన అధినేతలు ప్రకటించారు. అయితే శనివారం ప్రకటించిన జాబితాలో కడప జిల్లాలో మూడు, అన్నమయ్య జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉండగా ఈ ఆరు నియోజకవర్గాలు తెలుగుదేశం పార్టీవే కావడం విశేషం. ఇందులో గత ఎన్నికల్లో పోటీ చేసి వార్తను చెందిన ముగ్గురు అభ్యర్థులు తిరిగి టికెట్ దక్కించుకోగా, మిగిలిన ముగ్గురిలో కడప, తంబళ్లపల్లిలో పూర్తిగా కొత్తవారు కావడం, రాయచోటి అభ్యర్థికి గతంలో పోటీ చేసిన అనుభవం ఉన్న టిడిపి తరఫున తొలిసారి పోటీ చేస్తుండడంతో ముగ్గురు పాతవారు ముగ్గురు కొత్తవారితో జాబితా విడుదల చేసినట్లయింది. మరి ఎన్నో సర్వేలు, వడపోతల తర్వాత ప్రకటించిన ఈ జాబితా ఏ విధమైన ఫలితాలు టిడిపికి అందిస్తాయో వేచి చూడాలి.

## వాలంటీర్ల సేవలు చిరస్మరణీయం



మిగతా 2లో

- సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందించే విషయంలో వాలంటీర్లు కీలక పాత్ర
- వాలంటీర్లు జగనన్న ప్రభుత్వానికి పట్టుకొమ్మలు
- రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి
- ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

**సిద్దవటం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వాలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవలు చిరస్మరణీయమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటం ఎంపీడీఓ కార్యాలయం అవరణంలో శనివారం వాలంటీర్లకు వందనం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్రెడ్డిలు ముఖ్య అతిధులుగాహాజరయ్యారు. వారిని మండల వైఎస్సార్ సీపీ నాయ కులు గజమాలతో సత్కరించారు. సేవా వజ్రం, సేవారత్న, సేవా మిత్రలకు ఎంపికైన గ్రామ వాలంటీర్లకు వారు శాలువాకప్పి, మెడల్స్ ను అందజేసి ప్రశంశా పత్రంతో సన్మానించారు. అనం తరంఎమ్మెల్యేమేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వాలటరీ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ప్రతిసంక్షేమ పథకాన్ని లబ్దిదారులకు అందించే విషయం లో వాలంటీర్లు కీల పాత్ర పోషిం చారన్నారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డిమాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పపాదయాత్రలో ఇచ్చిన వాగ్దానా లను అన్నీటిని అధికారంలోకి వచ్చిన 2 సంవత్సర కాలంలోనే పూర్తి చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల

## చంద్రబాబును సీఎం చేయడమే ధ్యేయం...

### తంబళ్లపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



మిగతా 2లో

ర్యాలీగా తరలివెళ్తున్న జయచంద్ర రెడ్డి ,టిడిపి నాయకులు

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోనీ కదిరి నాధునికోట గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన దాసరిపల్లి జయచంద్ర రెడ్డి తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వాన్ని శనివారం టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారు. ఈ సందర్భంగా ములకలచెరువు టిడిపి కార్యాలయంలో జయ చంద్రారెడ్డిని అభినందించడానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వేలాదిగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ములకలచెరువు జనసంద్రమై పసుపు మయంగామారింది. ఈసందర్భంగా ఆయన మాటా డుతూ నాపై నమ్మకంతో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తనకు ఇచ్చారని ఆయన నమ్మకాన్ని వమ్ము చేయక నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఘన విజయం సాధించి భవిష్యత్తులో అన్ని రంగాలలో తంబళ్లపల్లె తలరాతను మారుస్తానని దాసరిపల్లి జయచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. . చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని అన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గ బాధ్యతలు చంద్రబాబు నాయుడు నాకు అప్పజెప్పడం చారిత్రాత్మకమని ఆయన ఆదేశాలు తూచా తప్పకుండా నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జెండా రెపరెపలాడేంతవరకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయనను ముఖ్యమంత్రిగా చూసేంత వరకు విశ్రమించేది లేదని భావోద్వేగంతో తెలిపారు. తంబళ్లపల్లె ప్రజలు మాఫియా, దౌర్జన్యాలు, అరాచకాలు చేసే నాయకులకు ఓటు తో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయేది తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రజా పాలన లో అన్ని వర్గాల ప్రజలు భంధ విముక్తులు అవుతున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు నన్ను మీలో ఒక్కడిగా మీ బిడ్డగా ఆశీర్వదించి ముందుకు నడపాలని కోరారు. సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చా ప్రతి రైతు కష్టంతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలపై

## రాష్ట్ర ద్రోహి బిజెపి..వైకాపా, టీడీపీ, జనసేన బానిసలు

ప్రాకులాడడం సిగ్గుచేటన్నారు. ఆ మూడు పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలన్నారు. ఆ మూడు పార్టీలతో రాష్ట్రానికి ఏమీ మేలు జరుగుతుందని తులసిరెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ తోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. ప్రత్యేకహెూదా, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, విభజన హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్, వామపక్షాల పొత్తు అవసరమని, ప్రజా సమస్యలపై వామపక్షాల అలుపెరగని పోరాటం చేస్తున్నాయని ఆయన కితాబు ఇచ్చారు. కాంగ్రెస్, వామపక్షాల పొత్తుతో దుష్టచతుష్టయ పార్టీలైన బిజెపి, వైకాపా, టీడీపీ, జనసేనలు చిత్తుకాక తప్పదని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఈనెల 26న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అనంతపురంలో ఎన్నికల శంఖారావం పూరిస్తారన్నారు. వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొంటారని, కాంగ్రెస్ శ్రేణులు తండోపతండాలుగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## వాలంటీర్ల సేవలు చిరస్మరణీయం

పిలల్ల ఉన్నత చదువులు చదివించేందుకు స్తోమత లేక మధ్యలోనే చదువులును ఆపేస్తుండడంతో ఆయన ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయడంతో ప్రతి పేద వారు ఉన్నత చదువులు చదువుకున్నారన్నారు. తండ్రి చదివించిన చదువులకు సార్థకత చేయాలన్న ఉద్దేశ్యంతో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 4 లక్షల ఉద్యోగాలను ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందించడంలో వాలంటీర్ల పాత్ర చాలా గొప్పదన్నారు. వాలంటీర్లు జగనన్న ప్రభుత్వానికి పట్టుకొమ్మలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, మల్లు వెంకటసుబ్బారెడ్డి, జెసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయబ్ రసూల్, పార్టీ నాయకులు కె.వి. సుబ్బయ్య, కె.వి. వెంకటసుబ్బారెడ్డి, జ్యోతి లక్ష్మిరెడ్డి, శివకుమార్ రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఈఓపీఆర్డీ పులిరామ్ సింగ్, గ్రామ సర్పంచ్లు, మరికొందరు పార్టీ నాయకులు, గ్రామ కార్యదర్శులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి




**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కాలవపల్లి సమీపంలో శనివారం పేకాట ఆడుతున్నారని సమాచారం పొందడంతో ట్రైనింగ్ డిఎస్పి ప్రశాంత్, సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్సై తిప్పేస్వామి తన సిబ్బందితో దాడులు జరిపి 9 మంది పేకాట రాయులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 101300 స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. దాడిలోపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమన్వయంతో ప్రజలకు సేవలు అందించండి

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంచిట్వేలి ఫిబ్రవరి 24. పార్టీలకతీతంగా ప్రజలందరికీ సమన్వయత్వంతో అధికారులు సేవలందించాలని టిడిపి మండల అధ్యక్షుడు, నిజం గెలవాలి రూట్ మ్యాప్ కోఆర్డినేటర్ కేకే చౌదరి కోరారు. ఈ మేరకు శనివారం టిడిపి నాయకులతో కలిసి స్థానిక తహసిల్దార్ జ్ఞానేశ్వరుని తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి మాట్లాడారు. మండలంలో ఓట్ల నమోదు విషయంలో దొర్లుతున్న తప్పులను సవరించాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రజాక్షేత్రంలో అధికారులు సేవలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ ,బాలాజీ, అనంత యాదవ్, బాలకృష్ణ యాదవ్, గుండాలయ్య యాదవ్, కరీం భాషా షబ్బీర్ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పెంచలయ్య, నవీన్ చౌదరి, వెంకటేష్ రాజుపెంచల్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, పాల్గొన్నారు



# టిడిపి రేసు గుర్రాలు

పని సులువైంది. అయితే కడప, రాయచోటి, తంబళ్లపల్లిలో గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు ఉండడం, టిడిపి టికెట్ కోసం చాలా రోజుల నుంచి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం తో టిక్కెట్ రానివారు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉండడంతో పరిస్థితి ఎలా ఉంటుందోనని టిడిపి శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. అయితే టికెట్ల ప్రకటన సమయంలో అన్ని పార్టీలలోనూ సరా మాములుగా జరిగే తంతే కావడంతో కొద్దిరోజులు పోతే అన్ని అవే సర్దుకుంటాయని ధోరణిలో శనివారం ప్రకటించిన టిడిపి గెలుపు గుర్రాలు అనుచరులతో కలిసి సంబరాలు చేసుకుంటూ ఎలాగైనా గెలవాలని ఇప్పటి నుండే వైసీపీకి దీటుగారేసులో నిలబడేందుకు అస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. టికెట్లు దక్కించుకున్న వారి పరిస్థితి ఇలా ఉంటే, టికెట్లు ప్రకటించిన స్థానాల్లో అభ్యర్థులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇంకెన్ని రోజులు వెయిట్ చేయాలి దేవుడా అంటూ తలలు పట్టుకుంటున్నారు.

**పీలేరు నల్లారి కిషోర్ రెడ్డిదే :** అన్నమయ్య జిల్లా పీలేరు టికెట్టు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఎన్నికల్లో కూడా ఆయనే పోటీ చేసి ఉండడం, స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం, నల్లారి కుటుంబానికి పీలేరులో భారీగా బలం ఉండడం, ఆయనకు పోటీగా నియోజకవర్గంలో మరో నేత లేకపోవడంతో టిడిపి మరో ఆలోచన లేకుండా పీలేరు టికెట్టు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కేటాయించారు. ప్రస్తుతం వైయస్సార్సీపి తరఫున ఎవరు పోటీ చేస్తారో తెలియదు కానీ పీలేరు నియోజకవర్గంలో మాత్రం ఈసారి విజయం నల్లారి దే అంటూ జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**తంబళ్లపల్లె రేసులో జయచంద్రారెడ్డి :** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం రేసులో అనూహ్యంగా దాసరపల్లి జయచంద్ర రెడ్డి టికెట్ దక్కించుకున్నారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యేలు గా పనిచేసిన వారు టికెట్ ఆశించినా అధిష్టానం మాత్రం జయచంద్ర రెడ్డి వైపే మొగ్గు చూపింది. ఇక్కడ వైసీపీ తరుపున ప్రస్తుతం పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తూ ఉండడం, రాబోయే ఎన్నికల్లో టిడిపికి గెలుపు అవకాశాలు ఉండడంతో ఆర్థిక , అంగబలం పుష్కలంగా ఉన్న దాసరిపల్లి జయచంద్రారెడ్డి వైపు టీడీపీ మొగ్గు చూపింది.అయితే జయ చంద్రా రెడ్డి మొట్ట మొదటి సారిగా పోటిచేస్తూ ఉండడం,ఇక్కడ టికెట్ ఆశించిన వారు గుర్రుగా ఉండడం తో ఎలా నెట్టుకొస్తారో వేచి చూడాలి. తంబళ్లపల్లిలో జయ చంద్రారెడ్డి కి పరిస్థితి అనుకూలంగా ఉన్న ఎన్నికలు ముగిసే వరకు ఇదే టెంపో కొనసాగించాల్సిన అవసరం ఎంతో ఉంది. సీనియర్లు ఉన్న కొత్తగా పార్టీలో చేరిన ఆయన ఏ విధంగా చంద్రబాబు నమ్మకం నిలబెడతారు వేచి చూడాలి.

**రాయచోటి బరిలో మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి బరిలో టిడిపి అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బరిలో నిలవనున్నారు. శనివారం ప్రకటించిన జాబితాలో ఆయన రాయచోటి టిడిపి అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించడంతో రాయచోటి టిడిపి రాజకీయం కొంచెం ఇష్టం కొంచెం కష్టంలా తయారైంది. టికెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి వర్గీయులు టిడిపికి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తుండడంతో రాయచోటి పరిస్థితి అర్థం కావడం లేదు. టికెట్ల ప్రకటన సమయంలో ఇలాంటి అసంతృప్తులు సహజమే అయిన వారు ఎంతవరకు సహకరిస్తారో వేచి చూడాలి. అయితే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబానికి బలమైన రాజకీయ నేపథ్యం ఉండడం, గతంలో పోటీ చేసిన అనుభవం ఉండడం, రాయచోటి నియోజకవర్గం లో బలమైన అనుచరుగనం ఉండడం, అన్ని వర్గాలలో మంచి పట్టు ఉండడంతో అసంతృప్తులు సద్దుమణిగి అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మాత్రం ఈసారి రాయచోటిలో టిడిపి వైసిపికి దీటుగా జవాబు ఇచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కడప బరిలో మాధవి రెడ్డి :** వైయస్ కుటుంబ కంచుకోట, ముస్లిం మైనార్టీలకు అడ్డగా ఉన్న కడప బరిలో ఈసారి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. వ్యూహాత్మకంగా చాలా కాలం నుండే ఆమెను టిడిపి కడప ఇన్చార్జిగా ప్రకటించడంతో ,ఇప్పటికే చాలా ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి సతీమణి కావడం ముఖ్యంగా మహిళ కావడం, చాలా ఏళ్ళుగా టిడిపికి కడపలో విజయం లేకపోవడంతో ఈసారి ఎలాగైనా విజయం సాధించాలని గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో మాధవి రెడ్డి అభ్యర్థిత్వం టిడిపికి మంచిదైనా, ఇక్కడ టికెట్ ఆశించిన వారు ఏ విధంగా సహకరిస్తారో వేచి చూడాలి. ఇప్పటికే కడప రాజకీయం టిడిపి వర్సెస్ వైసిపి గా వేడి మీద ఉన్నాయి. మరి ఈసారి టిడిపి అభ్యర్థిగా మహిళ బరిలో ఉండడంతో పోరు రసవత్తరంగా మారనుంది.

**మైదుకూరు పుట్టా దే :**

కడప జిల్లా మైదుకూరు టికెట్ టిడిపి సీనియర్ నాయకులు, మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ కే కేటాయించారు. అనేక దఫాలుగా మైదుకూరు టిడిపి ఇన్చార్జిగా పనిచేస్తున్న ఆయన గత రెండు ఎన్నికల్లో ఓడిపోవడం, ఈసారి ఎలాగైనా విజయం సాధించాలని భారీగానే కష్టపడుతున్న తరుణంలో టిడిపి అధిష్టానం టికెట్ కేటాయించడం, ఆయనకు పోటీగా టీడీపీ లో మరి ఎవరు బరిలో లేకపోవడంతో మైదుకూరు టికెట్ పుట్టాకే లభించింది. మరి రెండుసార్లు ఓటమి చెందిన ఆయన ఈసారి ఎలాగైనా విజయం సాధించాలని భారీగానే కసరత్తు చేస్తున్నారు.

**జగన్ పోటీగా బీటెక్ రవి :**

శనివారం ప్రకటించిన జాబితాలో పులివెందుల బరిలో టిడిపి అభ్యర్థిగా బీటెక్ రవిని ప్రకటించారు. ఇక్కడ బీటెక్ రవి పోటీ చేస్తారని అందరికీ ముందుగానే తెలిసిన లాంచనంగా శనివారం ప్రకటించారు. గతంలో వివేకానంద రెడ్డి పై ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం, వైయస్ జగన్ అడ్డాగా మారిన పులివెందులలో టిడిపి తరఫున గట్టిగా పోరాడుతుండడంతో జగన్ ఢీకొట్టేందుకు బీటెక్ రవే సరైన అభ్యర్థి అని టిడిపి అధిష్టానం టికెట్ కేటాయించింది. మరి పులివెందులలో జగన్ ఢీకొనాలంటే బీటెక్ రవి ఏ విధంగా ముందుకెళ్తాడో వేచి చూడాల్సిందే. మొత్తానికి శనివారం ప్రకటించిన జాబితాలలో పేర్లు ఉన్న అభ్యర్థులు ఆనందంగా సంబరాలు చేసుకుంటుంటే, టికెట్లు ప్రకటించని నియోజకవర్గాల్లో ఆశావహులు లో లోపలే మదనపడుతూ అసంతృప్తి వ్యక్తం చేస్తుంటే, శనివారం టికెట్లు ప్రకటించిన నియోజకవర్గాలలో టికెట్ ఆశించి భయపడిన వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఆగ్రహం తో ఊగిపోతుండడంతో ఇవి అన్ని తట్టుకొని టిడిపి రేసుగుర్రాలు ఏ విధంగా ముందుకెళ్తాయో వేచి చూడాలి. మొత్తానికి జగన్ కంచుకోటలైన కడప, అన్నమయ్య జిల్లాలో ఆరు మంది టీడీపీ అభ్యర్థుల ప్రకటన టిడిపికి ఎంత మేర మేలు కలుగుతుందో చూడాలి.

## చంద్రబాబును సీఎం చేయడమే ధ్యేయం

అవగాహన కలిగి ఉన్నానని వీరందరి సమస్యల పరిష్కారానికి నా శాయశక్తుల కృషి చేస్తానన్నారు. తంబళ్లపల్లె వెనుకబాటుతనాన్ని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతుల పంట కష్టాలను కడతేర్చి ప్రతి రైతు సస్యశ్యామలంగా గడపడానికి కృషి చేస్తానన్నారు. నేటి నుండే నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త వీరోచితంగా సమర శంఖారావం పూరించి తెలుగుదేశం పార్టీ విజయ పతాకం ఎగురవేయడానికి సన్నద్ధం కావాలని మీ వెంట మీకు అండగా నేనున్నానని నా ప్రాణం ఉన్నంతవరకు ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని ఉద్వేగంతో తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గం లో ని అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆచరించాలని ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. పార్టీ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీగా వెళ్లి టపాకాయలు పేల్చుతూ పలు మండలాల నుండి వందలాది వాహనాలలో టిడిపి శ్రేణులు కదలి రావడంతో ములకలచెరువు రహదారులు స్తంభించిపోయాయి. కార్యకర్తలు చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, జయ చంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి జయహో జయచంద్ర రెడ్డి నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది.



## రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

**– జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్**



**అన్నమయ్య కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సాధారణ ఎన్నికలు – 2024, ఓటర్ల జాబితా, సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలపై, ఓటర్ల జాబితాలో, ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏ అంశాల పైన, ఏవైనా ఫిర్యాదులు చేస్తే వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లాస్థాయిలో ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని,మండలస్థాయిలోకూడా శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించిన ఆర్వోలకు, తాసిల్దారులకు గత రెండు వారాలు శిక్షణ పూర్తయిందని తెలిపారు. కౌంటింగ్‌హాల్స్‌పైవచ్చేవారంలోసమీక్ష నిర్వహిసామన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్,డిఆర్ఓ సత్యనారాయణ,ఆర్వోలు,ఈఆర్వోలు పాల్గొన్నారు.



## వైసిపి ప్రభుత్వ ఇసుక దోపిడీపై టిడిపి ఆందోళన



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ రూరల్ పరిధిలో సీతంపల్లె పంచాయతీ లోని రేగళ్ళపల్లె గ్రామం వద్ద ఉన్న పెన్నా నది తీరాన అక్రమ ఇసుక దోపిడీ, రవాణాకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించిన టిడిపి ఇంఛార్జి .జి వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.సీతం పల్లె సర్పంచ్ చంద్రమోహన్ , లాయర్ చంద్రశేఖర్, కల్లూరు నరసింహారావు, తాళ్ళమాపురం అంకిరెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ అబ్జర్వర్ ఎవిఆర్ ప్రసాద్, జనసేన మాదాసు మురళి రాజుపాలెం మండల కన్వీనర్ దనిరెడ్డి విశ్వనాథరెడ్డి ,మాజీ రాజుపాలెం సర్పంచ్ సాన వెంకటసుబ్బారెడ్డి , వెలవలి పద్మనాభరెడ్డి,కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య,5 వార్డ్ బొమ్మిరెడ్డి ప్రసాద్,41 వార్డ్ శూలం శివప్రసాద్,40 వార్డ్ లక్ష్మీదేవి,37 వార్డ్ పొట్టిపాటి గంగాధర్, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుట్టా సుధాకర్ యాదవ్‌కి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మైదుకూరు తెలుగుదేశం నాయకులు

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గ తేదేపా అభ్యర్థిగా పుట్ట సుధాకర్ యాదవ్‌ని తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తొలి జాబితాలో ప్రకటించిన సందర్బంగా హైదరాబాద్ నందు గల సుధాకర్ యాదవ్ కార్యాలయంలో పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మైదుకూరు తెదేపా పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు ధనపాల జగన్, కటారి కృష్ణ, కోన సుబ్బారావు, ఏపీ రవీంద్ర, భాస్కర్ రెడ్డి, శెట్టి గుర్రప్ప,తిరమలేసు, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ముడియం ప్రసాద్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపుకు కృషి చేస్తా

– కౌన్సిలర్ షేక్ మునీర్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో ప్రొద్దుటూరు లో టిడిపి గెలుపుకు కృషి చేస్తానని కౌన్సిలర్ షేక్ మునీర్ అన్నారు. శనివారం స్థానిక 19వ వార్డు లో ఆయన నివాసం వద్ద వార్డులోని ఆయన కార్యకర్తలు, అనుచరులు, వార్డు ప్రజలు, మిత్రుల సమక్షంలో టిడిపిలో చేరగా, టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి మునీర్ కు టిడిపి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మునీర్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. అభివృద్ధి పట్ల ఆయన కు నిబద్ధత వుందని తెలిపారు. తనను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఎమ్మెల్యే రాచమల్లు తెలపడంతో ఆవేదన కు గురయ్యానని, గుర్తింపు లేని చోట వుండ లేక, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడి వార్డు నందు ఎటువంటి అభివృద్ధి జరగలేదని కావున వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, టిడిపిలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు ఈ వి సుధాకర్ రెడ్డి, రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు నల్లబోతులనాగరాజు,పలువురుజనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెల్ల రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ..



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లెల్ల నుండి పెద్దబాకరాపురం గ్రామం వరకు తారు రోడ్డుకు మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి భూమి పూజ చేశారు. శనివారం జిల్లెల్ల గ్రామంలో వైకాపా నాయకులు నల్లగట్ల లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో 35 లక్షల రూపాయల నిధులతో జిల్లెల్ల నుండి పెద్ద బాకరాపురం గ్రామం వరకు తారు రోడ్డు నిర్మించేందుకు శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి భూమి పూజ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తోందని బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో వైఎస్ఆర్ ప్రభుత్వం మేలు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోవు సాధారణ ఎన్నికల్లో ఖచ్చితంగా తిరిగి వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మీకు మేలు జరిగింటే మాకు ఓటు వేయండి అని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి చెపుతున్నారన్నారు. మరి ప్రతిపక్ష పార్టీలు ఇలానే అడగవచ్చు కదా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సంఘన హరినాథ్ రెడ్డి, వివి స్వామి, కామాక్షి రెడ్డి, కొండారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న పరిజ్ఞానాన్ని అందించే చర్యలు

ప్రిన్సిపల్ సునీత రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులలో విభిన్న అంశాలపై విషయ పరిజ్ఞానాన్ని అందించే చర్యల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ సునీతారెడ్డి పేర్కొన్నారు. శనివారం పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు ఉత్సాహాన్ని తెలివితేటలు పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా రైమ్స్, చిత్రలేఖనం తదితర అంశాలపై కాంపిటీషన్ కార్యక్రమాలు నిర్వహించారు వీటిలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు చెన్నకేశవరాజు ముఖ్యఅతిథిగా, విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా

– నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మదనపల్లె నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం నిమ్మనపల్లి మండలంలో 4వ విడత వైయస్సార్ ఆసరా మరియు వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండిసీ చైర్ పర్సన్ షమీం అస్లాం, మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత నిస్తున్నారని,ఇందుకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. 2019కి ముందు డ్వాక్రా రుణాలను తీసుకున్న మహిళలకు ఐదు సంవత్సరాల కాలంలో తిరిగి చెల్లించడం జరిగిందన్నారు. మహిళా పక్షపాతి ముఖ్యమంత్రిని జగన్ ను మరోసారి గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన వాలంటీర్లకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండలం వైఎస్సార్సీపీ ఇంచార్జ్ సదాశివరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రెడ్డి శేఖర్ రెడ్డి,మాజీ మండల ఇంచార్జ్ రమణా రెడ్డి,ఎంపీపీ నరసిం హులు,ఆర్బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ సుబ్రహ్మణ్యం,మండల వైస్సార్సీపీ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,సాయి ప్రసాద్ రెడ్డి,కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి తదితర నాయకులు సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది,పోలీస్ శాఖ,వైయస్సార్ ఆసరా లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్ :** శనివారం రాజంపేటలోని పాత బస్టాండ్ కూడలి నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం సీనియర్ లయన్ నాశరుద్దీన్ గారి తల్లి గారు ఎస్ మహబూబ్ జాన్ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు రాజంపేట చుట్టుపక్కల ప్రజలకు ఏ ఆపద వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు ఎప్పుడు సేవ చేయడానికి ముందు ఉంటారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనిగలుపాటి చంద్ర నాయుడు క్లబ్ సభ్యులు ఎం రామకృష్ణ నాయుడు షేక్ అబ్దుల్లా ఏ వెంకటసుబ్బయ్య నాయుడు క్లబ్ కార్యదర్శి నరసింహరాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు



## 59 లక్షల రూపాయలతో మదరసా అభివృద్ధి పనులు పూర్తి

సహకరించిన వైస్ కుటుంబికులకు ప్రత్యేక ధన్యవాదాలు – ట్రస్ట్ ప్రెసిడెంట్ అబ్దుల్ మౌలానా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** 59 లక్షల రూపాయలతో మదరసాలో అభివృద్ధి పనులు పూర్తి చేసుకుని ఎంపీ అవినాష్ రెడ్డి చే ప్రారంభోత్సవానికి సిద్ధం కావడం జరిగిందని, మదరస అభివృద్ధికి సహకరించిన వైయస్ కుటుంబ సభ్యులకు ట్రస్టు ప్రెసిడెంట్ అబ్దుల్ మౌలానా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మదరసా దారుల్ ఉలూమ్ తన్వీరుల్ హుదా (ట్రస్ట్) ప్రెసిడెంట్ అబ్దుల్లా మౌలానా మాట్లాడుతూ 2008 లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలపై అభిమానంతో ఆ కాలంలోనే ఏడు ఎకరాల భూమిని అరబిక్ కాలేజీ కోసం నిధులు ఖర్చు చేసి తర్వాత కూడా మన ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీఅవినాష్‌రెడ్డి మదరస సంక్షేమం కొరకు పిల్లల సంక్షేమం కొరకు బాగోగులు తెలుసుకుంటూ మదరస పిల్లల కోసం కాంపౌండ్ వాలు సిసి రోడ్లకు ప్రభుత్వం తరపున 59 లక్షల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులు పూర్తిచేసి 26-2-2024 వైయస్ అవినాష్ రెడ్డి ఎంపీ చేతుల మీదుగా ప్రారంభం కానున్నదని ఈ సందర్భంగా మైనార్టీ సోదరుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న వైయస్ కుటుంబీకులకు మైనార్టీ సోదరుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు వైఎస్‌మధుసూదన్‌రెడ్డి, వేల్పుల వైకాపా నాయకుడురాము,నూర్ భాషా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓ.రసుల్, వైసిపి ముస్లిం నాయకులు నూరుల్లాహ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్, కౌన్సిలర్స్ ఖాదర్, సిద్దయ్య, మస్తాన్, ముత్తవలీలు, ఉలుమాలు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన పదార్థాలు అందించాలి

### ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి -పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి - మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో ఉన్న అన్ని ప్రధాన హెూటల్స్, టిఫిన్ సెంటర్లు, కూలింగ్ షాపులు బేకరీల యజమానులకు ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకి మున్సిపల్ ఆఫీస్ నందు సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో హెూటల్స్ టిఫిన్ సెంటర్స్ బేకరీలు కూలింగ్ షాపులు పులివెందుల పట్టణ ప్రజలకు నాణ్యమైన పదార్థములను అందించవలెనని ప్లాస్టిక్ వాడకం తగ్గించవలెనని వివిధ రకాల రసాయనాలు కలిపిన పదార్థము లను ఎక్కడ విక్రయించకూడదని మీ హెూ టల్ నుంచి వచ్చే చెత్తను తడి పొడి చెత్తలుగా విభజించిమున్సిపల్ వాహనానికి అందించ వలనని పట్టణ పరిశుభ్రతకు తోడ్పడవలైనని తెలుపడమైనది ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్ , వైస్ చైర్మన్హఫీజుల్లా,కమీషనర్జి రమణారెడ్డి , సానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ పట్టణంలో ఉన్న అందరు హెూటల్ యజమానులు పాల్గొనడం జరిగినది.

# పులివెందుల టిడిపి కైవసం ఖాయం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం టిడిపి గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం టిడిపి అధిష్ఠానం పులివెందుల శాసనసభ టిడిపి అభ్యర్థిగా ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో వేంపల్లెలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, యువతకు పెద్ద అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా జగన్ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. ఈ ఐదేళ్ల జగన్ పాలనలో విద్యుత్, ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచారన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. టిడిపి-జనసేన ఉమ్మడి మేనిఫెస్టోతో పేదల జీవితాల్లో వెలుగులు నింపనున్నట్లు తెలిపారు. బిటెక్ రవి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ కష్టపడి టిడిపికీ అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, మడక శ్రీను, డక్కారమేష్, వేమాకుమార్, ప్రసాద్ రెడ్డి, రాహుల్, సుబ్బయ్య, గంగయ్య తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయం వద్ద సంబరాల్లో తెదేపా శ్రేణులు

### - సుధాకర్ యాదవ్ గెలుపు తథ్యం - మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం టిడిపి- జనసేన ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులో తెలుగుదేశం నాయకులు టపాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. శనివారం స్థానిక దువ్వూరు తెదేపా కార్యాలయం వద్ద మండల కన్వీనర్ బో రెడ్డి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు మండలం లోని కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బోరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సుధాకర్ యాదవ్ ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. మండలంలో కార్యకర్తలందరం సమిష్టితో కృషిచేసి మండలంలో అత్యధిక మెజార్టీ టిడిపి పార్టీకి వచ్చేటట్లు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కారపురెడ్డి సం జీవరెడ్డి, పాపినేని రాంబాబు,అందే శ్రీనువాసులు, తాహర్ హుస్సేన్, యం. రాజశేఖర్ రెడ్డి,బాస్కర్ రెడ్డి, నాగరాజు యాదవ్, సురేంద్ర యాదవ్, ఆశీర్వాదం,నీలాపురం రాఘవేంద్ర,హుసేన్ షా, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి పెంపొందించడంలో తోడ్పటుకు కృషి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించడంలో తోడ్పటుకు కృషి చేసేందుకే ఐసిటీ అకాడమి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తో ఎంఓయు ఒప్పందం కుదుర్చుకున్నామని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక కళాశాలలో ఆయన ఐసిటీ అకాడమి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తో ఎంఓయు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఈ ఒప్పందంలో భాగంగా ఐసీటి అకాడమి వారు విద్యార్థులకు, అధ్యాపకులకు నైపుణ్యాభివృద్ధి పెంపొం దించడంలో తోడ్పడుతారని, ముఖ్యంగా విద్యార్థులకు వివిద కంప్యూటర్ కోర్సులలో కమ్యూనికేషన్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణనిస్తారని, మరియు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని వివరించారు. కాలేజీలో ఇప్పటివరకు ఏపిఎస్ఎస్ డీసి ద్వారా మరియు నాంది ఫౌండేషన్ ద్వారా సుమారుగా 300 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ ఎంఓయు మరింత మంది విద్యార్థులకు ఉపయోగకరమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ కళాశాల విద్యార్థులకు ఉచితముగా జాబ్ స్కిల్స్లో ట్రైనింగ్ ఇచ్చి ఉద్యగ అవకాశాలు కల్పించడం చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎస్ఎస్ డీసి చీఫ్ జనరల్ మేనేజర్రవిగుజ్జుల,ఐసీటిఅకాడమి రాష్ట్ర విభాగాధిపతి దినకర్ రెడ్డి, వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ రమణయ్య, సివిల్ విభాగాధిపతి జయరామి రెడ్డి, మెకానికల్ విభాగాధిపతి జయచంద్ర రెడ్డి, ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి హరినాథ్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** క్రీడలు ఆడటం ద్వారా ఆరోగ్యం పెంపొందించ్చు కోవచ్చని సామాజిక సేవకులు రామకృష్ణయ్య అన్నారు.శారీరక,మానసిక ఆరోగ్యం కూడా క్రీడల ద్వారా మెరుగు పడుతుందని అన్నారు.క్రీడలు యువతకు జీవితంలో ఒక భాగం కావాలన్నారు.లక్కిరెడ్డి పల్లెలోని బాలయోగి గురుకుల కళాశాలలో నెహ్రూ యువకేంద్ర సహకారంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను శ్రీ వెంకటేశ్వర యూత్ డేవేలెప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కబడ్డీ క్రీడను వీక్షించారు.ఈ క్రీడలలో ఎనిమిది జట్లు పాల్గొనగా అందులో గెలిచిన అంజలి టీమ్ కు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యూత్ డేవేలెప్మెంట్ అధ్యక్షుడు సోమల వెంకటేశ్వర,ప్రిన్సిపల్ విజయ,వైస్ ప్రిన్సిపాల్ నాగమణి ,కబడ్డీ బృందాలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం అభ్యర్థిగా రాయచోటికి టికెట్ ప్రకటించడం అభినందనీయం

### టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, అచ్చం నాయుడులకు కృతజ్ఞతలు



**అన్నమయ్య మేజర్ న్యూస్ :** పోరాటానికి సిద్ధం అంటూ రాష్ట్రంలో సైకో పాలననురాయచోటి లో శాడిస్ట్ పాల నకు ముగింపు పలికేందుకు నాంది పలుకుతామనీ రాయచోటి తెలుగుదేశం పార్టీ టికెట్ పొందిన అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం తన కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ ప్రజల ఆదరణ అభిమానం కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం తన నాయకత్వాన్ని గుర్తించి బలపరిచి తెలుగుదేశం అభ్యర్థిగా టికెట్ కేటాయించడం అభినందనీయం అన్నారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తను నాయకులను కలుపుకొని పోయి గెలుపు బావుట ఎగర వేస్తానన్నారు .రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో తనలాంటి నిజాయితీ నాయకులకు టికెట్ ఇచ్చినందుకు మరొక సారి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ప్రతి గడప తొక్కి ప్రజలతో మమేకమై పార్టీని గెలిపిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు .నియోజకవర్గంలో ఇన్ని రోజులు ఒక లెక్క ఇప్పటినుంచి ఇంకొక లెక్కగా తెలుగు దేశం పార్టీని ముందు తీసుకెళ్తారన్నారు .రాయచోటి నియోజకవర్గం కొంతమంది కభందాస్తాలలో ఉండేదని కబంధహస్తాలను బద్దలు కొట్టి నిజమైన ప్రజాస్వామ్యం స్వేచ్ఛాయుతంగా ఉండే విధంగా కలిసికట్టుగా పనిచేసిన కృషి చేస్తా నన్నారుతన తండ్రి మండిపల్లి నాగిరెడ్డి సోదరుడు నారాయణరెడ్డి ఆశయ సాధన కోసం తనకు మంచి అవకాశం వచ్చిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ప్రతి ఒక్కరికి ముందుండి మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. నాపై నమ్మకంతో నా నమ్మకాన్ని బలపరిచి అందరి సహాయ సహకారాలు అందివ్వా లన్నారు. తనకు రాజకీయాలు పోరాటాలు కొత్త కాదని చిన్ననాటి నుంచి ఇలాంటివి చూసేసాను అన్నారు. టికెట్ కేటాయించిన శుభ సందర్భంగా ఆయనను రాయచోటి నియోజకవర్గంలోని పలువురు టీడీపీ కార్యకర్తలు అభిమానులు మరికొందరు నాయకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి ప్రతి ఒక్కరం తమ వెన్నంటే ఉంటూ పార్టీ అభ్యున్నతికి తమ గెలుపు నకు కృషిచేసి రాయచోటిలో ఎమ్మెల్యేగా చేయాల్సిన బాధ్యత తమవంతు ఉందని కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆయనకు ఒక భరోసాను ఇచ్చారు. రాయచోటిలో తెలుగుదేశం జెండా ఎగురవేస్తానన్నారు.తెలుగుదేశం పార్టీ రాయచోటలో గెలవవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలని ఈ సందర్భంగా మండిపల్లి విజ్ఞప్తి చేశారు.



# అభాగ్యులకు ఆదరణ చూపించిన ఎస్ఐ హృషికేశవరెడ్డి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** పట్టణములోని అభాగ్యులకు ఆదరణ చూపించిన కమలాపురం ఎస్ఐ హృషికేశవరెడ్డి, ఎటు వెళ్లాలో తెలియక రోడ్ల పైన ఉంటూ నడవలేని పరిస్థితిలో ఉన్న ఒక అభాగ్యుడిని, అలాగే కమలాపురంపట్టణంలో ఒంటరిగా జీవిస్తు అనారోగ్యంతో బాధపడుతున్న మరో వ్యక్తితో ఇద్దరినీ కమలాపురం పట్టణంలోని అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు సహకారంతో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో చేర్పించిన ఎస్సై, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అభాగ్యులకుయాచకులకు ఎంతోమందికి సహాయపడుతున్న వృద్ధాశ్రమం యాజమాన్యంనుఅలాగే అన్ని విధాల సహకరిస్తున్న అభి చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్‌నుఅభినందించారు,ఇలాంటివారికిసేవచేయడం అభినందనీయమన్నారు,కార్యక్రమంలో వాలంటరీ శ్యామ్,తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా బ్రహ్మ రథోత్సవం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో వెలసినటువంటి శ్రీ పద్మావతిసమేతవెంకటరమనుడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం బ్రహ్మ రథోత్సవం వైభవంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయప్రధాన అర్చకులు వరదాచార్యులచే ఉభయదారులతో ఉదయాస్తమాన స్వామివారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం భక్తుల నామస్మరణల మధ్య సతీసమేతుడైన వెంకటేశ్వరుడు రథంపై కొలువుతీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. తిరుమల మాడవీధులను తలపించేలా దేవదేవుని బ్రహ్మోత్సవం మెయిన్ బజార్, పాత గంగిరెడ్డి హాస్పిటల్, అమ్మవారి శాల వీధుల గుండా రథోత్సవంకన్నులపండుగగాసాగగాభక్తులుభారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి రథాన్ని పోటీపడి లాగగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి వాయిద్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకోగా, ఎక్కడ ఎలాంటిఅవాంఛనీయసంఘటనజరగకుండాపోలీసులుబందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలోభక్తులుఆలయనిర్వాహకులుపోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



# తాము చేసిన అభివృద్ధి, ప్రజలు పొందిన సంక్షేమం తమ గెలుపుకు సోపానాలు

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తాము చేసిన అభివృద్ధి, ప్రజలు పొందిన సంక్షేమం తమ గెలుపుకు సోపానాలు అవుతాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. 9వ రోజు ఆయన, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి 8వ వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహించారు. శనివారం ఉదయం ఏడు గంటలకే ఎన్నికల ప్రచారం మొదలైంది. ఎనిమిదో వార్డులో ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు చేరడంతో ప్రజలు సంపూర్ణ విశ్వాసం, మద్దతు తెలిపారు. ప్రజలకు మంచి జరిగితేనే తనను మరోసారి ఎమ్మెల్యే గా, అవినాష్ రెడ్డి ని ఎంపీగా, జగన్ మోహన్ రెడ్డి ని సీఎంగా తిరిగి ఆదరించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8వ వార్డులో తమ హయాంలో 24కోట్ల మేరసంక్షేమం,1కోటిమేరఅభివృద్ధికార్యక్రమాలునిర్వహించామని వివరించారు. పేదవారు, ఎస్సీ సోదరులు అధికంగా వున్న ఈ వార్డులో తమకు మద్దతు అనూహ్యమన్నారు. ప్రతిపక్షాలు ఒప్పుకోకపోయినా వైసీపీ గెలుపు ఏకపక్షమే అని ఎన్నికలు పూర్తయిన తర్వాత వారికే స్పష్టమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్ రాగుల శాంతి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి,ఆర్సీపిఏమెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, జేఏసీ కన్వీనర్ కల్లూరు నాగేంద్రరెడ్డి,వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ పథకాలే ఆయనకు శ్రీరామరక్ష



గడపగడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు శనివారం పట్టణం లోని 15 వ వార్డులో బుల్స్ ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి గడప గడపకు మన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తిరుగుతూ జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడప కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రజల మనిషి ప్రజలకు కావలసిన కోరికలని నెరవేర్చిన ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అన్నారు అలాగే పేద బడుగు బలహీన వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు అలాగే చేనేతలకు ఆటో వర్కర్స్ కు చేతివృత్తుల దారులకు ప్రతి ఒక్కరికి చేయూతను అందిస్తుందని తెలిపారు గడపగడపకు తిరిగి జగన్ అన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూపథకాలగురించి వివరిస్తూ వస్తున్నాడు రాబోయే ఎన్నికల్లో జగనన్న ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలోవైసీపీనాయకులుకార్యకర్తలుప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆర్జెడి ఆకస్మిక తనిఖీ



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఆర్జెడి రాఘవరెడ్డి

**నందలూరు (మేజర్ న్యూస్):** పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆర్జెడి ఏ. రాఘవరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.వంద శాతం ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవి లత, ఉపాధ్యాయులు సుదర్శన్ రాజు, వీరారెడ్డి, లక్ష్మీకాంతమ్మ, సుస్మిత అమర్నాథ్ ,షఫీ, పవనకుమారి జగన్ ,ప్రసాద్, శివరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడవులకు నిప్పు...పర్యావరణానికి ముప్పు

– ఉద్దేశపూర్వకంగా అడివికి నిప్పుపెడితే కఠిచర్యలు తప్పవు – మదనపల్లె సబ్ డిఎఫ్ఓఎస్.శ్రీనివాసులు వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అడవికి నిప్పు సమాజానికి ముప్పు తెస్తుందని,ఉద్దేశ్యపూర్వకంగా అడివికి ఎవరైనా నిప్పు పెట్టిన కఠినమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని మదనపల్లె సబ్ డిఎఫ్ఓఎస్.శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ హితం కోసం సామాజిక బాధ్యతగా అడవికి నిప్పుపెట్టడ్డాన్ని అడ్డుకోవడంతోపాటు ప్రజలకు అవగహన కల్పించాలాని కోరారు. ఇటీవల కాలంలో మదనపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అడుగు నిప్పు పెట్టడం తరచూ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అడవికి నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి హానికలగడంతోపాటు వర్షాభావ పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని,పచ్చదనం హరించుకుపోతుందని, వన్యప్రాణులకు ప్రాణహాని కలుగుతుందని అంతేకాకుండా వర్షాకాలంలో విత్తనాలు మొలకశాతం తగ్గిపోయి,కొత్త మొక్కలు పెరుగుదలకు అవరోధం కలిగి అడవులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.పశువులు,గొర్రెల కాపరులు అవగాహన రాహిత్యంతో కొత్తగా మేత వస్తుందని తరచుగా అడుగులకు నిప్పుపెట్టడం జరుగుతుందని ఇలాంటి పనులకు స్వస్తి పలకాలని సూచించారు.భారతదేశంలో 33 శాతం ఉండాల్సిన అడువులు క్రమేనా తగ్గి 23 శాతానికి పరిమితమ య్యాయని గుర్తు చేశారు.ఎక్కడైనా అడవికి నిప్పుపెట్టిన సంఘటనలు ఉంటే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.అడవికి నిప్పుపెట్టడం వల్ల అనేక అటవీ జంతువులు మృత్యువాత పడుతున్నాయని,కావున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తించి ఇలాంటి పనులకు స్వస్తి పలకాలన్నారు. అంతేకాకుండా అడవికి నిప్పు అడవి విస్తరణకు ముప్పుతెస్తుందనిదీనివల్ల పర్యావరణం దెబ్బతిని, కరువు కాటకాలతో పాటు వర్షభావ పరిస్థితులు తాగు,సాగునీటి ఇబ్బందులను ఎదు ర్కోవాల్సి వస్తుందన్నారు.ఈ విషయాన్ని రైతులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఎవరైనా ఆకతాయిలు అడవి నిప్పు పెట్టిన చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మదన్ మోహన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సేవలందిస్తున్న వాలంటీర్లు



వాలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేడ, జడ్పీ చైర్మన్ ఆకేపాటి

**నందలూరు (మేజర్ న్యూస్):** వాలంటీర్ వ్యవస్థ పేదలకు ఒక దిక్సూచిలా మారిందని పలు రాష్ట్రాలు వాలంటీర్ వ్యవస్థను ఆదర్శంగా తీసుకొని ఆ రాష్ట్రాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో మండల పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాద యాత్రలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకొని రాజన్న రాజ్య స్థాపనకు, ప్రజలకు ఇచ్చిన మాటని నిలబెట్టుకోవడానికి ప్రజాస్వామ్య పాలన అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు తీర్చడానికి దేశ చరిత్రలో మొదటిసారి వాలంటీర్ వ్యవస్థతో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కరోనా కాలంలో వాలంటీర్లు చేసిన సేవలు వర్ణనాతీతం అని అన్నారు. రానున్న రోజుల్లో వాలంటీర్స్ కు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, సీనియర్ నాయకులు భూమన శివ శంకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ శ్రీనాథ్, జె సి ఎస్ కన్వీనర్ కరీముల్లా ఖాన్, జిల్లా వర్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, సౌమ్యనాథ ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, వైస్ ఎంపీపీ అనుదీప్, ఉప సర్పంచ్ ఇబ్బు, నాయ కులు పెనుబాల నాగసుబ్బయ్య, అరిగే మనీ, కాకిచంద్ర, ఆనాల మధు యాదవ్, లేబాక నరసయ్య, అరిగే హరిబాబు, ఆటో శంకర, మహబూబ్ బాష, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆదేశిస్తే జగన్ పై పోటీకి సిద్ధం

– ఏఐసిసి సభ్యుడు దృవకుమార్ రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధమని ఏఐసిసి సభ్యుడు దృవకుమార్ రెడ్డి చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగాల పేరిట నిరుద్యోగ యువతను సిఎం జగన్ నమ్మించి మోసం చేశారన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమి లేదన్నారు. అలాగే ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆశీస్సులు, పిసిసి చీఫ్ షర్మిల ప్రోద్భలంతో వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని, సిఎం జగన్ ఓట్ల మెజారిటీ తగ్గించేందుకు కృషి చేస్తానన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు తెచ్చిన శైలజనాథ్, రఘువీరారెడ్డి, కెవిపి రామచంద్రరావు, స్టూడెంట్ విభాగాధ్యక్షుడు మధు యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పులివెందుల అసెంబ్లీ టికెట్ తనకు కాంగ్రెస్ పార్టీ కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
ఆదివారం 25 ఫిబ్రవరి 2024

## ప్రజా పోరు రధాన్ని ప్రారంభించిన పనతల సురేష్




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని శనివారం నియోజకవర్గ ప్రజాపోరు రధాన్ని అసెంబ్లీ ప్రజా పోరు కన్వీనర్ , రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రధాన్ని నియోజకవర్గం అన్ని మండలాల్లో ప్రచార వేదికగా వినియోగించాలని బిజెపి నాయకులు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు , ప్రజా పోరు కోకన్వీనర్ తోట శ్రీనివాసులు , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ వర్మ , అసెంబ్లీ ఆఫీస్ సెక్రటరీ జోగినేని సుబ్బారావు , సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ , సూర్య , శివయ్య, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాఘ పౌర్ణమి వేడుకలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయంలో మాఘ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కమీటీ సభ్యులు వెల్లడించారు. శనివారంమాఘపౌర్ణమి సందర్భంగా అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామికి అభిషేకం, పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే సత్య నారాయణ వ్రతం, అన్నదానం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్** : రాజంపేట మండలం సీతారామపురం గ్రామానికి చెందిన కోడూరు శివ కుమారుడు కోడూరు మంజునాథ్ వారి కుటుంబ సభ్యులకు రూ. 17,00,000 లక్షల చెక్కును ఏపీఐఐసి డైరెక్టర్ తంబెల వేణుగోపాల్ రెడ్డి అందజేశారు..ఈ సందర్బంగా మాట్లాడుతూ సి యం సహాయనిది పేద ప్రజలకు ఒక వరం ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డీ పేద ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఆదు కొన్ని ప్రభుత్వం ద్వారా సహాయం ని అందిస్తున్నారు అన్నారు రాబోయే ఎన్నికలలో తిరిగి ముఖ్య మంత్రి ని చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు అన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో బాధితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి

### – ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** క్రీడలతో క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి పొందవచ్చని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శనివారం ట్రిపుల్‌ఐటీలోస్పోర్ట్స్ మీట్ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో రానించి తమ ప్రతిభను చూపాలని, మానసికఒత్తిడినిజయించేందుకుక్రీడలుఎంతో అవసర మన్నారు. క్రమశిక్షణ, పట్టుదలఉంటేఏదైనాసాధించవచ్చునని..ఆదిశగావిధ్యార్థులుకృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ఏఓ రామభూపాల్ రెడ్డి, అకాడమిక్ డీన్ రత్నకుమారి, వ్యాయామవిభాగంపీడీలు షంషాద్, బాల ఓబయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కొరముట్ల

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో శనివారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు నియోజకవర్గ నలుమూలల ఐదు మండలాలకు సంబంధించిన పిర్యాదు దారులు వివిధ సమస్యలతో, వచ్చిన వారి సమస్యలు అక్కడికక్కడే సంబంధిత అధికారులతో స్వయంగా మాట్లాడి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు పరిష్కారిస్తున్నారు. అక్కడికి వచ్చిన రకరకాల సమస్యలుతో వారి సమస్యలను అప్పటికప్పుడు పరిష్కారం అయ్యేటట్లుగా చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రశాంత్



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపిలో ఆవిర్భావం నుంచి ఉన్న వారిలో చాలామందికి సముచిత స్థానం కల్పించి వారికి న్యాయం చేయటంలో భాగంగా యర్రగుంట్ల ప్రకాష్ నగర్ చెందిన ఊపిరి ప్రశాంత్ నీ వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ వైఎస్సార్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు నియామక పత్రం అందించారు. అనంతరం నోపురి ప్రశాంత్‌మాట్లాడుతూ నా పేరు నమ్మకం ఉంచి నన్ను వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డికి,జిల్లా అధ్యక్షులు కడప మేయర్ సురేష్ బాబుకి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటూ, నాపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీని అధికారం ఒక్కటే దెయంగా అహర్నిశలు పనిచేస్తానని అన్నారు.

## నిజం గెలవాలితో బాధిత కుటుంబాలకు నారా భువనేశ్వరి భరోసా

### – టిడిపి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అధికార వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడంతో ఆవేదనతో రాష్ట్రవ్యాప్తంగా పలువురు కార్యకర్తలు మృతి చెందారు.దీంతో ఆయన సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పేరిట మృతిచెందినకార్యకర్తల కుటుంబాలను పరామర్శించడానికి శ్రీకారం చుట్టిందని,ఇది టిడిపి శ్రేణులకు ఎంతో భరోసానిచ్చిందని టిడిపి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య పేర్కొన్నారు.ఇటీవల మదనపల్లి పర్యటనకు విచ్చేసిన నారా భువనేశ్వరిని బీసీ జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుబ్బిగాళ్ల భాస్కర్, రాజంపేట పార్లమెంట్‌వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షులు చెంద్రాయుడులతో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ చంద్రబాబును రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశారని,దీనిని జీర్ణించు కోలేని పార్టీ కార్యకర్తలు,సీబీఎన్ అభిమానులు అశువులు బాశారని దీంతో వారి కుటుంబాలకు అండగా ఉంటానని నిజం గెలవాలి పేరిట నారా భువనేశ్వరి పరామర్శించి,ఆర్థిక సాయం అందజేయడం తెలుగుదేశం పార్టీ గొప్పతనమన్నారు. నిజం గెలవాలి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని,నారా భువనేశ్వరికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.నారా లోకేష్ యువగళం పాదయాత్ర,నిజం గెలవాలి కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సవాన్ని నింపిందని,త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో టిడిపి – జనసేన కూటమి ప్రభంజనం సృష్టించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.



## పంట గిట్టుబాటు అడిగితే చంపుతారా...!

### – రైతు సంక్షేమం అమలు చేయాలి – రూ.50 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలి
### – సిఎం జగన్, చంద్రబాబు స్పందించకపోవడం సిగ్గుచేటు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతుంటే..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తుపాకీ గుండుతో కాల్చి చంపుతారా! అని సిపిఐ నేతలు సుబ్రమణ్యం, బ్రహ్మం, బాషా ప్రశ్నించారు. శనివారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతు ఆందోళన కార్యక్రమంలో తుపాకీ కాల్పుల్లో వీరమరణం పొందిన రైతు శుభంసింగ్ పట్ల విచారం వ్యక్తంచేశారు.స్వామినాధన్ సిఫార్సు మేరకు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, సంక్షేమం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా ధర్నా చేస్తున్న రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నారు. అలాగే దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో కంచె, బారికేడ్లు, ఇనుప మేకులు అమర్చి ఆందోళనకారులను ప్రవేశించకుండా అడ్డుకున్నారు. అయితే కొందరు విరచిత పోరాటం ద్వారా ఎట్టకేలకు ఢిల్లీకి చేరుకున్నారని, పోలీసులు లాఠీఛార్జి, బాష్పాయువు, తుపాకీ కాల్పులు జరిపారన్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది రైతులకు బుల్లెట్ గాయాలు తగిలాయని ఆవేదన వెలిబుచ్చారు. కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి వెంటనే రూ. 50 లక్షలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇంత జరుగుతున్నా రాష్ట్రంలోని సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల వద్దకు వెళ్లిఓటుఅడిగేఅర్హతవీళ్లకిఉందాఅంటూ ప్రశ్నించారు.ఈకార్యక్రమంలో వేముల సిపిఐ నేత చాంద్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బ్రహ్మం, సాంబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళను లక్షాధికారిగా చూడడమే జగనన్న లక్ష్యం

### – ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని మండల సమాఖ్య భవనంలో వివోఎల్ (ఆనిమేటర్స్), సీసీలు, ఏపీడి, ఏపీఎం లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి హాజరై ,ఆయన మాట్లాడుతూ గత చంద్రబాబు నాయుడు హయాంలో మహిళలకు ఒరిగింది ఏమి లేదన్నారు. జగనన్న ముఖ్యమంత్రి కాకముందు ప్రతి మహిళను లక్షాధికారులుగా చేస్తానని చెప్పడం జరిగిందని అలాగే జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక చెప్పిన మాట ప్రకారం అర్హత కలిగిన ప్రతి మహిళకు బ్యాంకు ద్వారా రుణాలు వేయడం జరిగిందన్నారు. వైయస్సార్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో '0' వడ్డీ రుణాలు పూర్తిగా ఇవ్వటం జరిగిందన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా ఈ నెలాఖరులోగా నాలుగో విడత రుణాలు వేయడం జరుగుతుందన్నారు. నవరత్నాల లో ఉన్న 24 పథకాలను జగనన్న చెప్పినట్టుగా అమలు చేశారన్నారు. మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయితే ప్రతి మహిళ కోటీశ్వరాలు అవుతారని, కావున ప్రతి ఒక్కరు మళ్ళీ జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అందుకు విఓఏల ద్వారా డ్వాక్రా సంఘాల సభ్యులకు చెప్పాలని ఆయన తెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా, 14 సంవత్సరాల 9 నెలలు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆయన చేసింది ఏమీ లేదు కావున ప్రజలు ఎవరు ఆయనను నమ్మే పరిస్థితిలో లేరని, గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ప్రభుత్వ పథకాలను ఇవ్వడం జరుగుతుండేదని అన్నారు. ప్రస్తుతం జగనన్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కులం , మతం , ఏ పార్టీ అని చూడకుండా అందరికీ మేలు చేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో వివో లకు కేవలం 3000 రూపాయలు మాత్రమే జీతాలు ఇచ్చేవారని ప్రస్తుతం 8000/- ఎనిమిది వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది కావున వాస్తవ విషయాలనుతెలుసుకోవాలన్నారూ. ఈ కార్యక్రమంలో ఏపీ డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27న చలో విజయవాడను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** ఎపిజెఏసి ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం జేఏసి ఉద్యమ కార్యక్ర మంలో భాగంగా మున్సిపల్ పాఠశాలల లోని ఉపాధ్యాయులను కలిసి సమస్యలపై చర్చిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 1 జూలై 2023 నుంచి వర్తించేవిధంగా 30% శాతము మధ్యంతర బృతిని వెంటనే ప్రకటిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభు త్వం 12 వ వేతనసవరణ సంఘం కమీషన్ ను ఏర్పాటుచేసిన ఆరు నెలలకు సిబ్బందిని నియమిం చిందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ త్వరగా వచ్చే అవకాశం వుంది కాబట్టి వెంటనే మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు గత నాలుగు సంవత్స రాలుగా రావలసిన ఆర్థికపరమైన బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందన్నారు. పెండింగ్ లో వున్న రెండు విడతలడిఎలనుప్రకటించాలన్నారు. 2018 నుండి రావలసిన కరువు బత్యం బకాయిలను చెల్లించాలన్నారు. 11వ పిఆర్సీ బకాయిలను వాయి దాల పద్ధతిలోకాకుండా ఒకేసారి ఏకమొత్తంగా చెల్లించాలన్నారు. పిఎఫ్ ఋణాలు, ఎపిజిఎల్ఐ ఋణాలు, ఫైనల్ పేమెంట్ లు, ఆర్జిత సెలవుల బిల్లుల రూపంలో ఉధ్యోగ,ఉపాధ్యాయులకు దాదాపుగా 33000వేలకోట్లరూపాయల బకాయిలను చెల్లించాల్సివుందన్నారు. మార్చి 15 లోపు అన్ని రకాల బకాయిలను చెల్లించాలన్నారు. 2003 డియస్సీటీచర్లకుపాతపెన్షన్ విధానాన్ని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీచేయాలన్నారు. ప్రతి నెలా 1 వతేదినఉద్యోగులజీతాలు, పెన్షన్లను చెల్లించాలన్నారు. ఈసమావేశంలోరాష్ట్రఆడిట్ కమిటి సభ్యుడు క్రిష్ణారెడ్డి,జిల్లాప్రధానకార్యదర్శిశ్రీనివాసరెడ్డి, పట్టణ శాఖఅధ్యక్ష,కార్యదర్సులుమోహన్ రెడి, కొండారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు ఆసిఫ్ హుస్సేన్, బాబుల్ రెడ్డి, మద్దిలేటి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 22 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో లయన్స్ కంటి ఆసుపత్రి నందు 22 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ప్రెసిడెంట్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు. శనివారం వారిని కంటి చూపు పురోగతి పరీక్షలు నిర్వహించి, వైద్యులు సలహాలు,సూచనలు మేరకు వారిని వారి ఇళ్లకు పంపడం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్షలు శిబిరాల్లో కంటిలో శుక్లం వున్న వారిని గుర్తించి వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేసి మరియు వారికి అవసరమైన మందులు,కంటి అద్దాలు అందజేసి పంపడం జరిగిందన్నారు.లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యం పేద సామాన్య ప్రజల అంధత్వ సమస్యను రూపుమాపడమేనన్నారు.ఇందుకోసం లయన్స్ క్లబ్ సభ్యులు సహకారం,లయన్స్ కంటి ఆసుపత్రిసిబ్బంది,వైద్యులుసహకారంతోనిర్విఘ్నంగాఈయజ్ఞాన్ని పూర్తిచేయగలుగుతున్నామన్నారు.రానున్నరోజుల్లోకూడాఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యంజేఎఫ్,పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,కంటి వైద్యులు లయన్ డాక్టర్ నివేదిత ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఘనంగా శ్రీ రానాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీదేవి భూదేవి సమేత రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారుజమ్మలమడుగు పౌర్ణమి సందర్భంగా శనివారం శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు, గర్భాలయం చుట్టూ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం టీటీడీ మరియు శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగినది. ఈ రథోత్సవ సందర్భంగా భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఏవో మోహన్, అర్చకులు శ్రీనాథ్ శర్మ ,శ్రీవారి సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ గుప్తా, సెక్రటరీ వెంకట కృష్ణుడు, ట్రెజరర్ గుర్రం శ్రీనివాసులు, కమిటీ సభ్యులు గంగనబోయిన రాధాకృష్ణ, నందీశ్వరయ్య ,భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లింల పక్షపాతి సిఎం జగన్

– హజ్ కమిటీ డ్కెరెక్టర్ మునీర్



**వేంపల్లె మేజర్ న్యూస్:** ముస్లింల నిజమైన పక్షపాతి ఏపి సిఎం వైఎస్ జగన్ అని హజ్ కమిటీ డ్కెరెక్టర్ మునీర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింల అభ్యున్నతికి సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటికే వైఎస్ఆర్సీపి నుంచి 6 మంది ముస్లింలను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయ మన్నారు. అలాగే టిడిపి తన 94 స్థానాల్లో కేవలం 1 స్థానాన్ని ముస్లింలకు కేటాయించడం గర్హనీయమన్నారు. దీంతో ఏ పార్టీ ముస్లింలకు అండగా, తోడుగా ఉందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. దివంగత నేత వ్కెఎస్ఆర్ ముస్లింల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంతేకాకుండా తన తనయుడు సిఎం జగన్ ముస్లింల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు చెప్పారు. ఉన్నత విద్య అభ్యసించేందుకు వేంపల్లెలో ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# విద్యుత్ స్తంభాల నాణ్యత ప్రమాణల్లో రాజీపడే ప్రసక్తే లేదు

## విద్యుత్ స్తంభాల తయారీ కేంద్రం ఆకస్మిక తనిఖీ – జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** విద్యుత్ స్తంభాల నాణ్యత ప్రమాణల్లో రాజీపడే ప్రసక్తే లేదని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ స్పష్టం చేశారు. సిద్ధవటంలోని విద్యుత్ స్తంభాల తయారీ కేంద్రాన్ని శనివారం విద్యుత్ శాఖ ఎస్ఈ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు తయారైన తరువాత విధిగా 21 రోజులు నీటి తొట్టిలో ఉంచి క్యూరింగ్ చేయాలని సంభంధిత కాంట్రాక్టర్ కు సూచించామన్నారు. భద్రత నియమాలు విధిగా పాటించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించి స్తంభాలు పటిష్టంగా తయారు చేయాలని ఆదేశించామన్నారు. విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో విద్యుత్ స్తంభాలు కీలకమన్నారు. అలాగే సిద్దవటం టౌన్ లోని షాదీఖానా వద్ద నుండి కోట వరకు ఉన్న ట్రాన్స్ఫార్మర్లను, లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు ట్రాన్స్ఫార్మర్లు మరియు లైన్ల నిర్వహణ విధిగా చేలయాలని ఘాటుగా హెచ్చరించారు. నిర్వహణ కార్యక్రమాలు సకాలంలో నిర్వహించకపోతే ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అవుతాయనివీటి మరమ్మతులకు అయ్యే ఖర్చులకు సంబంధిత అధికారి, సిబ్బంది బాధ్యులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం ఏఈ జయచంద్ర సిబ్బంది పాల్గొన్నారు



# వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు సదుం రోడ్డు నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానమునందు మాఘ పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు జరిగినవి. ఈ కార్యక్రమం గణపతి పూజతో ప్రారంభమై నవగ్రహ పూజ, అష్టదిక్పాలక పూజ, పంచపాలక పూజ, పంచామృతాభిషేకములాతో శాస్త్రోక్తంగా ముగిసినవి. ఆలయ ప్రధాన అర్చకులు రాజు స్వామి వారి ఆధ్వర్యంలో పౌరోహితులు సూత్రం కిరణ్ కుమార్ శర్మ గారిచే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతమును అత్యంత వైభవముగా నిర్వహించినారు. తదుపరి స్వామివారి తీర్థ ప్రసాద వితరణ, సుమంగళ్లులకు పసుపు కుంకుమ తాంబూలాదులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముద్దు కృష్ణయ్య, లెక్చరర్ హరినాద్ రెడ్డి ,ఎంపీడీవో ఆఫీస్ ప్రతాపరెడ్డి ,జయరామిరెడ్డి, మేస్త్రి శ్రీనివాసులు ,స్వరూప్ రెడ్డి, గ్రామీణ బ్యాంక్ విశ్రాంత మేనేజర్ కాశీనాథ్ భవాని, లలితా కిరణ్, స్వరూప్ రెడ్డి, నీరజ తదితరులు దంపత సమేతంగా పాల్గొన్నారు.



# బాధించే ఒళ్ళు నొప్పులకు కొత్తిమీర మంత్రంలా పనిచేస్తుంది



**వీరవల్లి మేజర్‌న్యూస్ :** పెయిన్ కిల్లర్స్ వద్దు బాధించే ఒళ్లు నొప్పులకు ఈ ఆకు మంత్రంలా పనిచేస్తుంది.. మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఇది దీర్ఘకాలిక నొప్పి లేదా స్వల్పకాలిక జ్వరాన్ని కూడా నయం చేస్తుంది. కొత్తిమీర అనేక వ్యాధులలో నొప్పి నివారిణిగా ఉపయోగపడుతుంది.కొత్తిమీరతో మంట, గాయం, మూత్ర విసర్జన, ఆకలి లేకపోవడం, జీర్ణక్రియ, జ్వరం, రక్తహీనత వంటి అనేక ఆయుర్వేద ఉపయోగాలు ఉన్నాయి. రోగి వయస్సు, వ్యాధిని బట్టి దీనిని వాడాలి. సరైన మోతాదును నిర్ణయించాలి. కాబట్టి ఈ ఔషధం ప్రయోజనం పొందడానికి, ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే దీనిని ఉపయోగించాలి. ప్రకృతిలో మన చుట్టూ చాలా మొక్కలు ఉన్నాయి. అవి ఒక్కోటి ఒక్కో వ్యాధి నివారిణిగా పనిచేస్తాయి. అటువంటి మూలికలలో ఒకటి కొత్తిమీర కూడా ఒకటి. ఇది సాధారణంగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి చెందింది. కొత్తిమీర అనేక తీవ్రమైన వ్యాధులకు విరుగుడుగా పనిచేస్తుంది. అంతేకాదు.. తీవ్రమైన ఒళ్లు నొప్పు లకు కూడా గొప్ప ఉపశమనంగా పనిచేస్తుంది. ఒళ్లు నొప్పులు బాధిస్తున్నప్పుడుసాధారణంగా చాలా మంది పెయిన్ కిల్లర్స్ వాడుతూ తాత్కాలిక ఉపశమనం పొందుతారు. కానీ, ఇలా ఒళ్ళు నొప్పులు బాధించిన ప్రతీసారి ఎక్కువ మోతాదులో పెయిన్ కిల్లర్స్ తీసుకోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు వైద్య ఆరోగ్య నిపుణులు. వాటివల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని చెబుతున్నారు.. అవి ఇతర అనారోగ్య సమస్యలకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. అందుకే ఒళ్లు నొప్పుల నుండి శాశ్వత ఉపశమనం కోసం ఎలాంటి సైడ్అఫెక్ట్స్ లేని ఇంటి చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆరోగ్య నిపుణులు. ఎలాంటి నొప్పులకైనా హెర్బల్ రెమెడీస్ చాలా అద్భుతంగా పని చేస్తాయి. అందులో కొత్తిమీర కూడా ఒకటి. కొత్తిమీర వాడకంతో కూడా ఒళ్లు నొప్పులను దూరం చేసుకోవచ్చునని ఆరోగ్య నిపుణులుసూచిస్తున్నారు.అదేలాగో ఇక్కడతెలుసుకుందాం..కొత్తిమీరతో ఆయుర్వేదం లో వివిధ ఉపయోగాలున్నాయి. దీని ఆకులను పేస్టులా చేసి వాపు లేదా గాయంపై రాస్తే గాయం త్వరగా మానుతుంది. దీని ఆకులు, వేర్ల కషాయం అన్ని కాలేయ వ్యాధులను నయం చేస్తుంది. దీని మూలం కడుపులో రాళ్లను నయం చేయడానికి ఉపయోగిస్తారు. కొత్తిమీర ఎండిన ఆకుల పొడిని ఉసిరి పొడితో కలిపి తీసుకున్నట్టయితే. శరీరం నుండి రక్తహీనతను తొలగిస్తుంది. ఇది దీర్ఘకాలిక నొప్పి లేదా స్వల్పకాలిక జ్వరాన్ని కూడా నయం చేస్తుంది.కొత్తిమీరఅనేకవ్యాధులలోనొప్పి నివారిణిగా ఉపయోగపడుతుంది. కొత్తిమీరతో మంట, గాయం,మూత్రవిసర్జన,ఆకలి లేకపోవడం, జీర్ణక్రియ,జ్వరం, రక్తహీనత వంటి అనేక ఆయుర్వేద ఉపయోగాలుఉన్నాయి.కానీ ఆయుర్వేద వైద్యులను సంప్రదించిన తర్వాతే, ఈ మందును వాడాలని పదే పదే చెబుతున్నారు. రోగి వయస్సు, వ్యాధిని బట్టిదీనినివాడాలి.సరైన మోతాదును నిర్ణయించాలి.కాబట్టిఈ ఔషధం ప్రయోజనం పొందడానికి, ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించాలని అన్నారు



పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో
నిర్మిస్తున్న జగనన్న గృహాలకు,
గన్నవరం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి,
రేణిగుంట ఎయిర్‌పోర్టు ప్రహరీనిర్మాణానికి
పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి
మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను సరఫరా చేస్తున్నాము. మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేస్తున్నామని
తెలపుటకు సంతోషిస్తున్నాము.
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన
మిన్షరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
ఉత్పత్తి అవుతున్నాయి. బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్ల సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .







Interlocking Pavers | Concrete Bricks | Interlockir Block











RBI BRICKS
RELIABLE BRICK INDUSTRIES

ఇట్లు మీ....
# మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111

# భూ పంపిణీతో పేదలకు శాశ్వత ప్రయోజనం

## పేద, బడుగు,బలహీన వర్గాల భూములపై సకల హక్కులు కల్పిస్తున్న సీఎం జగన్

## ఎట్టిపరిస్థితుల్లోనూ పేదలు భూములనుఅమ్ముకోవద్దు - గాలివీడులో జరిగిన ఫ్రీ హోల్డ్ పట్టాల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం కలుగుతుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడు లో జరిగిన ఫ్రీ హోల్డ్(2003 సంవత్సరానికి ముందు ఇచ్చిన డి కె టి పట్టాల కు రెగ్యులరైజేషన్)పట్టాల పంపిణీలో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గాలివీడు మండలంలో ఫ్రీ హోల్డ్ పట్టాలు : లబ్ధిదారులు: 2837, విస్తీర్ణం: 6310 ఎకరాలు,తొలివిడత అసైన్మెంట్ కమిటీ కి సంబంధించి 118 పట్టాదారులకుగాను 141.36 ఎకరాల విస్తీర్ణపు భూములుకు, చుక్కల భూములు లబ్దిదారులు:1815, విస్తీర్ణం: 1986 ఎకరాలును ,ఇమామ్ భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకుపట్టాలుగా ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలో అసైన్మెంట్ కమిటీ రెండవ విడతలో 559 రైతులకు 773 ఎకరాలను పట్టాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్దిదారులకు పట్టాలు అందచేసి,వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తు న్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్నిరైతులకుపట్టాలుగా ఇవ్వడం జరుగుతోం దన్నారు.పేదల భూ పంపిణీపై గత ప్రభుత్వాలు పట్టించుకోలేదుగత ప్రభుత్వం పేదలకు భూ పంపిణీపై చొరవ చూపలేదన్నారు. 2004-2009 కాలంలోవైఎస్ఆర్హయాంలో పేదలకు భూపట్టాల పంపిణీ జరిగిందని, తరువాత ఒక ఏడాది భూ పట్టాల పంపిణీ జరిగిం దని, తరువాత పంపిణీ జరగలేదన్నారు.ఇప్పుడుజగన్పాలనలో చారిత్రా త్మకంగా భూపట్టాల పంపిణీ జరుగుతోందన్నారు .పట్టాలుపొందువారుఅధికారులుకు గానీ, సిబ్బ ందికి గానీ, దళారులుకు గానీ ఏ ఒక్కరికీ లంచాలు కానీ మామూళ్లు ఇవ్వనవసరం లేదన్నారు.

**పేదల పక్షపాత ప్రభుత్వం సీఎం జగన్ ను మళ్లీ ఆశీర్వదించాలి :** నిరుపేదలకు సంక్షేమం, అభివృద్ధి, ఆశ్రయంలను కల్పించడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇది పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థలతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఉచిత విద్యుత్, ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, 108,104 పథకాలును ప్రవే శపెట్టారన్నారు. పద్నాలుగేళ్ళు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు హయాంలో శాశ్విత అభివృద్ధి పథకం ఏ ఒక్కటీ లేదన్నారు. చంద్రబాబు మాటపైన నిలబడే వ్యక్తి కాదని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చక మ్యానిఫెస్టోను సైతం ఆన్ లైన్ లో లేకుండా చేసిన చరిత్ర వారిదని గుర్తు చేశారు.ఇప్పుడు భవిష్యత్ కు గ్యారంటీ అని చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, ప్రజలు ఎవరూ చంద్ర బాబును నమ్మే స్థితిలో లేరన్నారు.అదే సీఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 సాతామికి పైగా నెరవేర్చి ఆదర్శ ముఖ్యమంత్రి అనిపించుకున్నాం న్నారు. సీఎం జగన్ ను మళ్లీ ఆశీర్వదించాలని ఆయనప్రజలకువిజ్ఞప్తి చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలు పట్టాల భూములను అమ్ముకోవద్దు అన్నారు

**రెండు చేతులెత్తి నమస్కరించి విన్నవించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి :** పేదలు, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని, ఇచ్చిన,ఇస్తున్న పట్టాలను ఏ ఒక్కరూ అమ్ముకోవద్దని రెండు చేతులెత్తి నమస్కరించి శ్రీకాంత్ రెడ్డి విన్నవించారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే బ్యాంకులలో తనఖా పెట్టుకోవచ్చున న్నారు .రైతు బరోసా, ఇన్ ఫుట్ సబ్సీడీ తదితర పథకాలు కూడా అందుతాయన్నారు .రోజు రోకు కూ భూముల విలువ పెరుగుతోందని, భూములు వుండాయన్న ధైర్యంతో పేదలు కాలర్ ఎగరేసుకుని బతకాలని సీఎం జగన్ లక్ష్యమన్నారు. పట్టాలు పొందేందుకు అధికారులకు గానీ,సిబ్బందికి గానీ, దళారులుకు గానీ లంచాలు ఇవ్వొద్దన్నారు.భూ పట్టాల పంపిణీలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు.

**బడుగు,బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం**





**పెద్దపీట :** బడుగు,బలహీన వర్గాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.పార్టీ పదవుల్లో సైతం అగ్రస్థానం కల్పించిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. పండుగ వాతావరణంలో పట్టాల పంపిణీపట్టాల పంపిణీపై పేదలు, బడుగు, బలహీన వర్గాలలో హర్షాతి రేకాలు నెలకొన్నాయి జగన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులుగాలివీడులో జరిగిన పట్టాల పంపిణీ పండుగ వాతావరణం లో జరిగింది. పట్టాల పంపిణీపై పేదలు, బడుగు, బలహీన వర్గాలలో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు సీఎం జగన్, ఎంపీ మిథున్, ఎంఎల్ఏ శ్రీకాంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి, మండల కన్వీనర్ యదుభూషన్ రెడ్డి, ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, వైస్ ఎంపిపి శ్రీనివాసులు,మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, గుమ్మా అమరనాథ రెడ్డి, సర్పంచులు దీప్తి, ఉమాపతి రెడ్డి, కేశవ రెడ్డి, ఉమా ప్రభాకర్, కాల్వపల్లె జానకమ్మ, జానకి రామంజులు రెడ్డి, బాబాపకృద్దీన్, దేరంగుల నారాయణ,క్రిష్ణా రెడ్డి, మల్లికార్జున నాయుడు, ఎంపీటీసీలు చిన్నరెడ్డి, గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి, షానవాజ్, అరుణ, పేరం అన్న పూర్ణమ్మ, మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి, మహిళా నాయకురాలునాగేశ్వరమ్మ, సచివాలయ కన్వీనర్ లు వేంకటాద్రి, పూలికుంట హరినాధ రెడ్డి, రాష్ట్ర వడ్డెలు కార్పొరేషన్ డైరెక్టర్ వల్లేపునగేష్,వాటర్ షెడ్ చైర్మన్ లు బండి బసిరెడ్డి, నల్లాబత్తుని రమణా రెడ్డి,వైసీపీ నాయకులు గేట్ బ్రహ్మానందరెడ్డి,మద్దిరాలభానుమూర్తి రెడ్డి, నాగభూషణ్ నాయుడు, శివగంగి రెడ్డి, ఆంజనేయరెడ్డి, మోడెం వెంకటేష్,కృష్ణారెడ్డి, రమణ, వేంకటాద్రి, వెంకటనారాయణ రెడ్డి, బట్టి రమణ, కోఆప్షన్ బావఫ్రుద్దీన్, సచివాలయ కన్వీనర్ నిజామోద్దీన్, వెంకట నారాయణ రెడ్డి, మహబూబ్ బాషా,మధుసూదన్ రెడ్డి,గేట్ నాయుడు, శ్రీహరి నాయుడు, ఎస్ ఎం డి జమీల్, శంకర్ రెడ్డి, బిసి సెల్ కార్యదర్శి పరశురాం ,వీరాంజులు నాయుడు, శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవలో నేను సైతం...

## రక్తదాతలను ప్రోత్సహిస్తున్న ఉమర్



**రాజుపాళెంమేజర్ న్యూస్:** ప్రజలకు ఏదో ఒక రకంగా ఉపయోగపడాలని తపనతో ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నరాజుపాళెం మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన ఉమర్ ను పలువురు అభినందిస్తున్నారు. ఎక్కువగా యువకుల్లో రక్త దాతలను ప్రోత్సహిస్తున్నారు. వారి ద్వారా ఇప్పటికే వివిధ శిబిరాల ద్వారా సుమారుగా 700 మంది రక్తదానం చేశారు. అంతే కాకుండా ప్రజలకు అవసరమయ్యే వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వారికి అవసరమైన వైద్య పరీక్షలు మందులను అందించి ప్రశంసలు అందుకున్నారు. ఆపదలో ఉన్నవారికి యువత సహకారంతో రక్తదానమే చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ ఫౌండర్ ఉమర్ తెలిపారు ప్రధానంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులను ఆదుకోవడమే లక్ష్యమ న్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మునుముందు ఎక్కువగా నిర్వహిస్తా మని తెలిపారు. శనివారం ఉమర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛందంగా మండల కేంద్ర మైన రాజుపాళెం గ్రామానికి చెందిన ప్రశాంత్ రక్తదానాన్ని అందించారు.

# దివంగత మండల కో ఆప్షన్ మెంబర్ మస్తాన్ కుటుంబానికి అండగా ఉంటాము

## జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటిఅమర్నాథ్ రెడ్డీ



**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన రాజంపేట మండలం యల్లగడ్డ కు చెందిన ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యులు దివంగత మస్తాన్ కుటుంబ సభ్యులు తమ ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు అని పెద్ద దిక్కు కోల్పోయామని జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆకుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి వారికుటుంబసభ్యులకులిఅంద జేశారు. ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికీ , అకేపాటి అమర్ నాథ్ రెడ్డికి కుటుంబ సభ్యులు ధన్య వాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జాహిద్ అలి,దర్బార్,రహంతు తదితరులు పాల్గొన్నారు

# నేడు భూతపురి 87వ జయంతి, 22వ సాహిత్య పురస్కార ప్రదానోత్సవం



**కడప సిటీ మేజర్ న్యూస్ :** 'మహాకవి' 'శతావధాని' డా? భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్ మరియు అల్లసాని పెద్దన సాహిత్యపీఠం ఆధ్వర్యంలో నేడు (25.2.2024 ఆదివారం) ఉదయం 10 గంటలకు భూతపురి 87వ జయంతి 22వ సాహిత్య పురస్కార ప్రదానోత్స వాన్ని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, కార్యదర్శి డా? భూతపురి శివరామ సురేంద్ర శర్మ తెలిపారు. డా? భూతపురి సుబ్రహ్మణ్యశర్మ బహుముఖ ప్రతిభాశాలి అని, కవిగా, అవధానిగా, జ్యోతిష వాస్తు శాస్త్రజ్ఞులుగా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్నారన్నారు. అయిదు దశాబ్దాల పాటు సాహితీసేవ చేసి పరమార్థశ్రీ, శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతం, శ్రీకృష్ణ రక్షణమ్, భూతపురి రామాయణం వంటి అనేక మహా కావ్యాలు రచించారన్నారు. 2 శతావధానాలు, సుమారు 160 అష్టావధానాలు చేసి అవధాన రంగంలోనూ తనదైన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. ఆయన సాహితీసేవను గుర్తించి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్తో సత్కరించిందన్నారు. రసజ్ఞులు గజారోహణం, గండపెండేరం, స్వర్ణ హస్తకంకణం వంటి సత్కారాలతో, అవధాన వాచస్పతి, ఉభయ కవిసార్వభౌమ వంటి బిరుదులతో గౌరవించాన్నారు.ఈ కార్యక్రమానికి డా వై.యస్.ఆర్. ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ సభాధ్యక్షులుగా, యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. విశిష్ట అతిథిగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, ప్రధానవక్తగా సాహితీవేత్త తెలుగు పండితులు బి.రాజశేఖర్, ఆత్మీయ అతిథులుగా విశ్రాంత హిందీ పండితులు ఎ.రామసుబ్బారెడ్డి, ప్రముఖ వైద్యులు డా కె.గోపీనాథ్, సంస్కృత ఉపన్యాసకురాలు డా వై.నాగేంద్రమ్మ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా డా భూతపురి 22వ స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రసిద్ధ కవి, విమర్శకులు, గ్రంథ పరిష్కర్త వైద్యం వేంకటేశ్వరాచార్యులుకు అందజేయనున్నట్లు, ఆయనను రూ.10,116/- నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తున్నట్లు తెలియజేశారు. ఆయన 63 రచనలు చేయడంతోపాటు 65 గ్రంథాలను పరిష్కరించి వెలుగులోకి తెచ్చారన్నారు.

# మాఘ పౌర్ణమి సందర్భంగాఅభయ ఆంజనేయుడికి ప్రత్యేక పూజకార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శనివారం రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు మాఘ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకం వడమాల పూజ ఆలయ ప్రధాన అర్చకులు అపలాచారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది అని ఆలయ ధర్మకర్త పోతుగుంట రమేష్ నాయుడుతెలిపారు

# పీలేరు టిడిపి అభ్యర్థిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



– ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణుల సంబరాలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గానికి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మదనపల్లి టౌన్,నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి,మహిళా కార్యదర్శి విజయమ్మ, రామమూర్తి,యాలగిరి దొరసామినాయుడు,రామమూర్తి,నవీన్ కుమార్,రెడ్డప్ప,అన్వర్ బాషా, గండికోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ నల్లారి కుటుంబం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అమరనాథ్ రెడ్డి మంత్రిగా జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని తనదైన శైలిలో జిల్లా అంతట మంచిపట్టు కలిగి మచ్చలేని రాజకీయ జీవితం కలిగిన వ్యక్తి అన్నారు.అతని తనయుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేస్తున్నారని అటువంటి వ్యక్తికి తెలుగుదేశం పార్టీ టికెట్ ప్రకటించడం కార్యకర్తలందరికీ సంతోషాన్నిస్తుం దని,అతని గెలుపు ప్రజాగెలుపు కావాలని ఆకాంక్షించారు.అభ్యర్థుల తొలి జాబితాలో కిషోర్ కుమార్ రెడ్డి పేరు ప్రకటించినందుకు చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.అతను తప్పక విజయం సాధించి అన్నమయ్య జిల్లాలో మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటారని తెలిపారు.

# సాయిబాబా ఆలయంలో ఘనంగా మాఘ పౌర్ణమి వేడుకలు



శాస్త్రవేత్తంగా హెూమాలు– పాలాభిషేకాలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం మాఘ పౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని ఆలయంలో శాస్త్ర వేత్తంగా హెూమాలు పాలాభిషేకాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పాలాభిషేకాలు వేద పండితులు అద్దంకి ఉదయ్ కుమార్ సురేష్ మురళి లు ఉభయదారులచే హెూమాలు శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య లక్ష్మీ అనురాధ, ఆధ్వర్యంలో ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, గంగాదేవి, పార్లపల్లి కిషోర్, కుమార్, శ్వేత, లక్ష్మి ప్రసన్న పద్మనాభ రెడ్డి, హిమంబి వీర నారాయణ స్వామి, సుధాకర్, డాక్టర్ శరణ్య, నిర్మల సాయి వారి వారి దంపతులచే సాంప్ర దాయ బద్ధంగా గణపతి, నవగ్రహ, దత్తాత్రేయ, సాయినాథ, హెూమ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ మాఘ మాసంలో వచ్చే పౌర్ణమిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం స్వామివారికి పాలాభిషేకాలు సామూహిక హెూమాలు భక్తుల చేతుల మీదుగా ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారు మొక్కలు చెల్లించుకోవడం జరుగుతోందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ దారులు భక్త జనావళి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ జయంతి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**
రాజంపేట మండలం హత్యరాల అరుంధతి వాడలో బీజేపీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కవి సన్యాసి సంఘసంస్కర్త శ్రీ సంత్ రవిదాస్ 647 వ జయంతి సందర్భంగా స్థానిక గ్రామస్తులతో కలిసి వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తిసంత్‌శిరోమణి రవిదాస్ మహారాజ్‌కి జయ ంతి సందర్భంగా వారికి ఘన నివాళులు.అర్పించారు చెప్పు లు కుట్టే చమర్ కులం లోమాఘ పౌర్ణమి రోజున,కాశీ వద్ద సీర్ గోవర్ధన పురంలో జన్మించి, బాల్యం నుండే భక్తుడై, బ్రాహ్మణుడు అయిన రామానందుడి శిష్యుడై, కృష్ణభక్తురాలు మీరా బాయి, చిత్తోడ్రాణి, కాశరాజులకు గురువై, కబీర్ సమకాలికుడై,నిర్గుణ భక్తిలో మునిగినసంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ ప్రవచించిన సూక్తులు అందరికి మార్గదర్శకాలు అవు తాయి"రామ నామంతో నిండిన మనసులో, రాముడే నివసిస్తాడు. ఆ నామం లో అద్భుతమైన శక్తి దాగి వుంది. ఆ శక్తికి క్రోధం, కోరికలు కూడా దగ్ధమవుతాయి".మనసు పవిత్రంగా ఉంటే, గంగ నీరు కూడా మన లొంద లోకి తానంతట ఇలాంటి అనేక సూక్తులు ప్రజలకు తీసుకెళ్లి ప్రజలను అట ఆధ్యాత్మిక వైపు సామాజిక రుగ్మతల నుంచి బయటపడే విధంగా పోరాడిన సంఘసంస్కర్త గొప్ప ఆధ్యాత్మిక కవి అని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్ బిజెపి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీన అనంతపురం జిల్లాలో జరుగు కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి కోరారు శనివారం ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సిడబ్ల్యూసి సభ్యులు రుద్రరాజు మీడియా చైర్మన్ తులసి రెడ్డి రఘువీరారెడ్డి జంగా గౌతమ్ మస్తాన్ వల్లి ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఈ బహిరంగ సభకు హాజరవుతారని తెలిపారు జమ్మలమడుగు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ బహిరంగ సభకు 26వ తారీకు ఉదయం జమ్మలమడుగు బిఆర్ రెసిడెన్సి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వాహనాలు బయలుదేరుతాయని ఆయన తెలిపారు ఈ బహిరంగ సభను 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు రాష్ట్రంలోని ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన తిరిగి అధికారంలోకి వస్తేప్రధానమంత్రికావడంజరుగుతుందని ప్రధాన మంత్రి అయితే రాష్ట్రం అన్ని రకాలుగా సుభిక్షంగా ఉంటుందని తెలిపారు అదే రోజు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కూడా విడుదల చేస్తారని అందులో ముఖ్యంగా ఆరు సూత్రాలు మూడు లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ 500 రూపాయలకే వంట



గ్యాస్‌సిలిండర్ ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6000 రూపాయలు ఆర్థిక సహాయం ప్రత్యేక హెూదా అమలు రాయలసీమకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని కూడా ఏర్పాటు చేస్తారని తెలిపారు అలాగే కడప లో స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీతీసుకుంటుందనితెలిపారు విభజన చట్టంలోని హామీలనునెరవేరుస్తామని నిర్వహిస్తారని తెలిపారు

# చల్లా ఆధ్వర్యంలో రెండు చోట్ల అన్నదానం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మ తల్లి దేవాలయం అన్న ప్రసాదం కార్యక్రమం, మైదుకూరు రోడ్డు ఆన్వార్ థియేటర్ దగ్గర, శనివారం మరియు పౌర్ణమి రోజున ఒకే రోజు రావడం తో రెండు చోట్ల అన్నదానం పట్టణంలో చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పట్టణంలోని పాదచారులకు నిరాశ్రయులకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయో గకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో చల్లా రాజగోపాల్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేలా కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో సాయి డిగ్రీ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ నగర్ కు వెళ్లే మార్గాన నూతన సిమెంట్ రోడ్డుకు శనివారం భూమి పూజను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు నిర్వహించారు .ఎన్నో ఏళ్లుగా ఉన్న దారి సమస్యను స్థానిక భూ యజమానులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకి అంబేద్కర్ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయసలహామండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,ఉపసర్పంచ్ శివసాయి, జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ,ఎంపీటీసీ రౌఫ్, ఆంజనేయులు,రాజుగోపాల్, రాజేంద్ర,శారదమ్మా,,మండలవ్యవసాయ్యసలహామండలిచైర్మన్ వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, చెంచురామయ్య,రత్తయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా అశ్వర్థ నారాయణ స్వామి కళ్యాణం

**సిద్దవటం మేజర్ న్యూస్** : సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేటలో సమీపంలోని శివునిపల్లి గ్రామానికి ఎదురుగా వెలసిన కాశిరెడ్డి నాయన స్వామి ఆరాధన ఉత్సవంలో భాగంగా శనివారం పౌర్ణమి రోజున అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణము అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీకాశిరెడ్డినాయన స్వామి గుడి ఆవరణంలో ఉన్న రావిచెట్టు, వేప చెట్లకు పండితులు కళ్యాణం నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక తరలి వచ్చి కళ్యాణాన్ని తిలకించారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
25 ఫిబ్రవరి 2024

# తంబళ్లపల్లెలో జయ చంద్రారెడ్డి ఎంపికపై సంబరాలు...



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా దాసిరిపల్లి జయచంద్ర రెడ్డి ఎంపిక కావడంతో తంబళ్లపల్లి మండల కేంద్రంలో శనివారం టిడిపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఉదయం క్రాస్ రోడ్ లో హరిత సర్కిల్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి బాణసంచా పేల్చి చంద్రబాబు నాయుడు, లోకేష్, జయ చం ద్రారెడ్డిల నాయక త్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తిం చారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పేదల పక్షపాతి, నిస్వార్ధ నాయకుడు జయ చంద్రారెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని అదే విధంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు విజయం లాంచడమేనని ఘంటా పతంగా తెలిపారు. జయ చంద్రారెడ్డి గెలుపు కోసం తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పోరాటం చేయాలని గెలుపు మనదేనని మన బిడ్డల భవిష్యత్తు కోసం తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం తెచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సరీ శివ, మదన్ మోహన్ రెడ్డి, మ్యూజికల్ శివ, సుబ్రహ్మణ్యం, రామ్మోహన్ రెడ్డి, బోయిపల్లి శివ, ఎద్దుల వారి కోట మధుసూదన్, నారాయణ, వెంకట్ రెడ్డి, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# పుష్పగిరి నీటిలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పుష్పగిరి నదిలో ప్రమాదవ శాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి చెందినట్లు వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం స్నేహితులతో కలిసి పుష్పగిరి నదిలో సరదాగా మునగడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఒక వ్యక్తి గల్లంతయినట్లు తెలిపారు, నీటిలో గల్లంతయ్యి మృతి చెందిన వ్యక్తి శనివారం మధ్యాహ్నం లభ్యమైన మృతదేహం, పోలుగారిపల్లి సికేదిన్నె మండలం మృతుడి పేరు చెన్నయ్య 40 అని గుర్తించారు, మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించామన్నారు..

# హరిహర క్షేత్రంలోశ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవం

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పైడి కాలువ గ్రామం నందు శ్రీ హరి హర క్షేత్రంలో వెలసిన రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవంలో కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా శనివారం వేకువ జామునపౌర్ణమిశుభవేళవైభవంగారాజశ్యామలయాగం,ఏకాదశి రుద్ర సంకల్ప తహోమం,పూర్ణహుతిపూజలుచేశారు, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన ్‌రెడ్డెంవెంకటసుబ్బారెడ్డిఆయనసతీమణిరెడ్డెంలక్ష్మీప్రసన్న, కుమారు దురెడ్డెం వెంకటసాయిప్రత్యుష్ రెడ్డిలు పాల్గొని శ్రీ రాజ్యలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి కృపకుపాత్రులయ్యారు,ప్రత్యేకపూజలునిర్వహించినరెడ్డెంకుటుంబ సభ్యులు..



# పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,నిస్సార్ అహ్మద్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

– నిమ్మనపల్లి ఆర్బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులుగా మరోసారి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని,మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని నిమ్మనపల్లి ఆర్బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం నిమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ, వాలంటీర్లకు వందనం కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలను ఆర్బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ సుబ్రహ్మణ్యంలు శాలువా,పూల మాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొని యాడారు.ఇక మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిది ప్రత్యేక ముద్ర అన్నారు.మదనపల్లి – తిరుపతి నాలుగు వరుసల రహదారి,అనిబీసెంట్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్ మంజూరు కావడం ఆయన చొరవేనన్నారు.వైకాపా పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని,త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో అధికార పార్టీని మరోసారి అఖండ మెజార్టీతో గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి చైర్మన్ షమీం అస్లాం,మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : డాక్టర్ రాజేష్ కుమార్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** దేశమంతా మార్చి మూడు నుండి -జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలకు, టీచర్స్ లకు వాక్సినేటర్స్ కు పిలునిచ్చారు.చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మధ్యాహ్నం పోలియో బూత్ టీం మెంబెర్స్ కు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు పోలియో రహిత సమాజం కోసం పల్స్ పోలియో చుక్కలను నూరు శాతం పూర్తి చేయాలన్నారు. డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ మార్చి మూడవ తేదీన పోలియో కేంద్రాలలో వద్ద,4,5 వ తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాల న్నారు.తర్వాత డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ చాపాడు మండలంలో 0-5 సంవత్సరాలపిల్లలు 3020 మంది ఉన్నారని,5 రూట్స్ వేశామని,45 పల్స్ పోలియో బూత్స్ ఏర్పాటు చేశామని, అన్ని పోలియో కేంద్రాలలో వాక్సినేటర్స్ ఉంటారని, ఎవరికి ఇబ్బంది ఉండదన్నారు. మార్చి మూడవ తేదీన ఆదివారం ఉదయం 7 గంటలకే పోలియో కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తారని ఆమె తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మహాదేవ్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, ఆశ నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్,రమేష్, నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, యంఎల్‌హెచ్‌పిలు, ఏయన్ యం లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఆయాలు, పాల్గొన్నారు.

# టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా... పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ఖరారు

సంబరాల్లో మునిగి తేలుతున్న... తెదేపా శ్రేణులు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా.పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ఖరారుసంబరాల్లో మునిగి తేలుతున్న. తెదేపా శ్రేణులుటిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థుల మొదటి జాబితాలో మైదుకూరు నియోజకవర్గం నుండి పుట్టా సుధాకర్ యాదవ్ పేరును ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలకేంద్రాలలో బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచుకుంటున్నారు.

# మార్కెట్ లో కైనెటిక్ గ్రీన్



**కడప మేజర్‌న్యూస్ :** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్ అధునాతన సాంకేతికత ఫీచర్లతో కూడిన స్టైలిష్, మల్టీ యుటిలిటీ ఎలక్ట్రిక్ టూ వీలర్ త్రీ వీలర్ లు ప్రవేశపెట్టింది. ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష శనివారం ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ-లూనా అనేది హై-స్పీడ్ ఎలక్ట్రిక్ టూ-వీలర్, అలాగే త్రీ వీలర్ ఆటో 100శాతం డిజైన్ చేయబడింది, ఇందన పొదుపులు శబ్దం లేని, ఉద్గార రహిత రైడ్ లక్ష్యం అన్నారుఅనంతరం కే.ఆర్. భుట్టో ఏజెన్సీ అధినేతలు భుట్టో అంజాద్ ఖాన్ భుట్టో, ఖాదర్ ఖాన్ భుట్టో లు మాట్లాడుతూ కైనెటిక్ గ్రీన్ కి గర్వకారణం, ఇది లూనా వారసత్వంపై వ్యామోహంతో కూడిన పునరాగమనాన్ని సూచిస్తుంది. ఇలూనా, కింగ్, ఫ్లెక్స్, త్రీ వీలర్ సఫార్ స్మార్ట్ ఆటో లను ప్రవేశం ఎలక్ట్రిక్ మొబిలిటీ యొక్క రంగం ఒక విప్లవానికి తక్కువ కాదు. కేవలం వాహనం ప్రారంభించడం కంటే, ఇది ఇ-మొబిలిటీ యొక్క భవిష్యత్తు కోసంఅన్నారు. ఈ కార్యక్రమానికి పి. ఇంతియాజ్ అలీ ఖాన్, ఆసిఫ్ అలీ ఖాన్, మన్సూర్ ఆలీ ఖాన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఖాజా మొయినుద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యుత్ సంస్థలో మీటర్ రీడర్స్ 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదని,స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్ అందరికీ సంస్థలో ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు.మీటర్ రీడర్స్ అందరికి యాజమాన్యం ఇస్తున్న పీస్ రేటును కాంట్రాక్టర్లు స్వాహా చేస్తున్నారని వీరందరికీ పీస్ రేటును పెంచాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సంస్థలో 25 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని వీరందని క్రమబద్ధీకరణ చేస్తానన్న ముఖ్యమంత్రి హామీ నేటికీ అమలు కాలేదని విమర్శించారు.వీరందరిని తక్షణం క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.ఎనర్జీ అసిస్టెంట్లు విద్యుత్ ఉద్యోగులా లేదా సచివాలయ ఉద్యోగులా తేల్చాలని,కారుణ్య నియమాకాలు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఉయ్యాలవాడలోని రేనాటి బంధువులను కలిశా

## -ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లాలోని మండల కేంద్రమైన ఉయ్యాలవాడ గ్రామంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి , బుడ్డా వెంగళరెడ్డి వారసత్వ కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి కలిశారు. శనివారం ఉయ్యాలవాడ గ్రామంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో వెలిసిన బుడ్డా వెంగల్ రెడ్డి నాలుగవ వారసత్వం బుడ్డా విశ్వనాథ రెడ్డిని కలిసినట్లు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడ్డా విశ్వనాథరెడ్డి తన పూర్వీకులైన బుడ్డా వెంగల్ రెడ్డి చేసిన సేవలు గురించి వివరించారని తెలిపారు. 1866లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం విక్టోరియా రాణి బుడ్డా వెంగల్ రెడ్డి చేసిన సేవలను తెలుసుకొని మద్రాస్ కు పిలిపించుకొని కొంత ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారన్నారు. ఆయనకు విక్టోరియా రాణి ఒక గడియారం లాంటి పెద్ద చైనును బహుమతిగా



అందించినట్లు విశ్వనాథరెడ్డి తెలిపారు. ఆ వస్తువు ఇప్పటికి కూడా ఇంటిలో ఉన్నదని దీన్ని చూడటానికి చాలామంది వస్తుంటారని తెలిపారు. ఆ వస్తువు కోట్ల రూపాయలు అవుతుందని వారు తెలిపారు. ఆ వస్తువు కోసం ఉయ్యాలవాడలో అప్పట్లోనే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని వారి బంధువులు తెలిపారు. ఇప్పటికీ బుడ్డా వెంగల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు వచ్చిన వారికి భోజనాలు, కాఫీలు అందించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. భారతదేశంలోని రాష్ట్రాల ప్రజలే కాకుండా ఇతర దేశాలలోని పౌరులు కూడా వస్తుంటారని విశ్వనాథరెడ్డి తెలిపారు.బుడ్డా వెంగల్ రెడ్డి ఇంటి పేరు మద్దెల అని అయితే అందరూ బుడ్డారెడ్డి అని పిలుస్తూ అలానే ఇంటిపేరు అయిందని గ్రామస్తులు తెలిపారు. 2023 ఫిబ్రవరి 27వ తేదీన ప్రధాన మంత్రి బుడ్డా వెంగల్ రెడ్డి గారి పేరు మీద ప్రత్యేక తపాలా కవరును విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వారసత్వ కుటుంబం వారిని కూడా కలవడం జరిగింది అని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఉన్న ఇంటిలోనే ఐదవ వారసత్వం వారు సాంబ శివారెడ్డి, దస్తగిరిరెడ్డి లు నివసిస్తున్నారు. వారిని కలుసుకుని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రను తెలుసుకున్నట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. నరసింహారెడ్డి గారి ఇంటి పేరు కూడా దొరవారి అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఉయ్యాలవాడ గ్రామం కావున ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కాలక్రమమైన పిలుస్తున్నారు అని అన్నారు.రేనాటిసూర్యచంద్రులు అనగా సూర్యుడి



లా భగభగ లాడే పేదలకు సహాయ సహకారాలు అందించిన నర్సింహారెడ్డి సూర్యుడు, కరువుకాటకాలలో భూములు సైతం అమ్మి చల్లగా అన్నదానం నిర్వహించిన బుడ్డా వెంగళరెడ్డి చంద్రుడు అని గ్రామస్తులు తెలిపారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు రేనాటి సూర్యచంద్రులని పిలవబడుతున్నారు. ఏది ఏమైనా ఉయ్యాలవాడ గ్రామానికి వెళ్లి స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను కలుసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు .ఆయన వెంట రెడ్డి సంఘం సభ్యులుబొమ్ము లక్ష్మీ పుల్లారెడ్డి,గువ్వల చెన్నారెడ్డి ,ఇరగంరెడ్డివీరారెడ్డి,ఇరగంరెడ్డి వరదారెడ్డి, చిన్న సింగన పల్లె గ్రామస్తులు చెన్నూబోయిన సంజీవ రాయుడు,నారుబోయిన చిన్న సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



# శేష వాహనంపై శ్రీ రంగనాథుడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శేష వాహనంపై శ్రీ రంగనాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యరంగమైనటువంటి పులివెందులలో శ్రీ రంగనాథుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండగా శనివారం ఆలయ ప్రధాన అర్చకులు రాజేష్ శర్మచే శేష పూజల అనంతరం శ్రీదేవి శ్రీ భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి పులివెందుల పురవీధులలో భక్తులకు దర్శనమివ్వగా భక్తులు హరినామ స్మరణతో తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి సాసర్ల చిన్నమ్మ కథ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధికర్ రెడ్డి, పాలక మండల సభ్యులు పొట్టిపాటి మాధవాచారి, కాంబోజి మల్లికార్జున, రాజశేఖర్, నంగి సోమేశ్వరమ్మ, ఆకుల చంద్రావతి, బత్తెన వాణి, తుమ్మలూరు సూర్యలక్ష్మి, వేల్పులమహేశ్వరి,ఆలయఈవోరమణ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనతో విసిగిపోయిన కూరగాయల మార్కెట్ వ్యాపారస్థులు...

## మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనతో కూరగాయల మార్కెట్ వ్యాపారస్థులు విసిగిపోయారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. 72వ రోజు బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మండి బజార్లో పాల్గొని తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణి చేశారు. స్థానిక మండిబజార్ అసోసియేషన్ వ్యాపారస్థులు ప్రెసిడెంట్ రోషన్, సెక్రటరీ రామకృష్ణారెడ్డి, బాదుబోయిన సుబ్బారావు, వేంపల్లి రవీంధ్రనాథరెడ్డి, బైసాని శ్రీనివాసులు, చితలరెడ్డి వద్ది నరసింహులు, కళ్యాణ్కుమార్, దస్తగిరితో పాటు స్థానిక నాయకులు, మార్కెట్ ప్రెసిడెంట్ యకిన్ వల్లి, ఖలందర్, మహబూబ్ బాష, బషీర్, మహమ్మదౌట్లు ఆయన ఘనస్వాగతం పలికారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పెద్దాయనకు గెలిపించుకునేందుకు కృషి చేస్తాం అని వారుధీమావ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, సిద్ధారెడ్డి నాగమునిరెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ నిర్మాణం శరవేగంగా చేయండి

## హౌసింగ్ పీ.డి సాంబశివయ్య

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న జగనన్న పక్కా ఇండ్ల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయడానికి హౌసింగ్ అధికారులు చొరవ చూపాలని జిల్లా హౌసింగ్ పీడి సాంబశివయ్య ఆదేశించారు. శనివారం హౌసింగ్ డివిజనల్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పక్కా ఇండ్ల నిర్మాణాలపై పంచాయతీల వారీగా విచారణ చేశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పక్కా ఇండ్ల నిర్మాణాలపై డిఇ శ్రీహరి, జై సుజాతలు వివరణ ఇచ్చారు. మొత్తం 30 జగనన్న లేఅవుట్లు లో నిర్మాణాలు వేగం పుంజుకున్నాయని మండలంలో ఇప్పటికి 922 ఇండ్లు పూర్తి చేశామన్నారు. లేఔట్లలో తంబళ్లపల్లె, పరసతోపు, గుండ్లపల్లి, చెట్ల వారి పల్లి, చింతలరేవుపల్లి, నల్లగుట్ట హరిజనవాడలలో నిర్మాణాలు ఊపందుకున్నట్లు చెప్పారు. మండలంలో పక్కా ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో 1116 గృహాలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పిడి మాట్లాడుతూ ఎన్నికలలోపు జగనన్న పక్కా గృహాలు 100% పూర్తయ్యేలా హౌసింగ్ అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్ష లో డీఈవో అనిల్ కుమార్ రెడ్డి, సబ్ డిఈఓ వాహిద్ భాష, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నూతన జడ్జి భవనం ప్రారంభం...



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన జడ్జి భవనాన్ని శనివారం జిల్లా జడ్జి భీమారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు పరిధిలోని సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించాలని సూచించారు. తొలుత జిల్లా జడ్జి భీమారావును స్థానిక జడ్జ్ ఉమర్ ఫరూక్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జడ్జ్ ప్రవీణ్ కుమార్, మదనపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ఆసిఫా సుల్తానా, డిప్యూటీ లీగల్ సెల్ సెక్రెటరీ కరుణ కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమల్లి రెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో 18 మంది పాత నేరస్తుల బైండోవర్

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లి తాలూకా పోలీసులు వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 18 మందిని స్థానిక తహసిల్దార్ రమాదేవి ఎదుట శనివారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తాలూకా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఎన్నికల సమయములో పాత నేరస్తులు గొడవలు, అల్లర్ల వంటి నేరాలకు దూరంగా ఉండా లన్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్య కలాపాలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితులంతా అక్రమ మద్యం రవాణా, సారాతయారీ,ఘర్షణలు,హత్యలు,దొంగతనాలు, మోసాలు, హత్యాయత్నాలవంటికేసులున్న ఆరోపణలు ఎదుర్కొంటున్నా రని ఏఎస్ఐ తెలిపారు.




# జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో శ్రీశైల దేవస్థాన ఆలయ పర్యవేక్షకులు నాగేశ్వరావు ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని జ్యోతి గ్రామంలో శనివారం రాత్రి జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలందేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు ఆధ్వర్యంలో లోక కళ్యాణర్థం శ్రీశైల భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవ మూర్తులకు మాఘ శుద్ధ పౌర్ణమి రోజు శనివారం రాత్రి వేద పండితులు జ్యోతి స్వరూప్, శరత్, అర్చకులు సునీల్, సునీల్ కుమార్ శర్మ, మణికంఠ శర్మ, వినోద్ కుమార్, పరిచారక మృతుంజయ లు కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతి పూజ, మహాన్యాసక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించి వేద పండితుల వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారి లీలా కళ్యాణం రంగ రంగా వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు స్థానికులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుబ్బమ్మ, ఎస్పై పెద్ద ఓబన్న, వైఎస్ఆర్సీపీ నాయకులు జ్యోతి లక్ష్మిరెడ్డి, శివ కుమార్‌రెడ్డి, సుధాకర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కలసపాడులో స్పీడ్ అందుకున్న వైసిపి ఎన్నికల ప్రచార జోరు

## పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి, గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**కలసపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడులో అధికార వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో శనివారం కలసపాడు లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను దృష్టిలోఉంచుకొనిమనప్రభుత్వం పేదల పక్ష పాతిగాగ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధి కొరకు ఏంతో కృషి చేశారని అన్నారు. కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి పొలాలను అందిస్తూ ముఖ్యమంత్రి జగన్ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి జగనన్నకు మంచి మెజార్టీతో మన నియోజకవర్గము నుండి మన పార్టీ అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపాల్సిన బాధ్యతమనఅందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేదలను అభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలని కోరారు. బద్వేలు శాసనసభ్యులు డాక్టర్ దాసరి సుధా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని అన్ని వర్గాల కంటే దళితులకు మన ప్రభుత్వం పేదల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని రానున్న ఎన్నికలలో మరొకసారి అవకాశం ఇచ్చి నన్ను గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ అడ్వకేట్ నాగార్జున రెడ్డి ఆంధ్రప్రదేశ్ ఫుడ్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బద్వేల్ నియోజకవర్గ యువ నాయకుడు ఆదిత్య రెడ్డి మండల నాయకులు సూధా రామకృష్ణారెడ్డి, కలసపాడు సర్పంచ్ శివలీల ఎంపీపీ నిర్మల నారాయణ జడ్పిటిసి గురివిరెడ్డి, కలసపాడు జేఏసీ కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, సహకార సొసైటీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు సగిలి సుదర్శన్, బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్జట్టిపోయిన సింగరయ్య ఎంపీటీసీ కొండ దామోదర్రెడ్డిమండలవైసీపీ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు యువకులు బద్వేల్ నియోజన వర్గ వైసిపి నాయకులు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు



# విఆర్ఎలకు 500.డిఎ అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు



**అట్లూరు , మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు ( వీఆర్ఏ) లకు రాష్ట్ర ప్రభుత్వం ? 500 డిఎ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటం పై ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గత సంవత్సరం 27.06.2023.వ తేదీ విజయవాడ మంగళగిరి లోని సిసిఎల్ఏ చీఫ్ సెక్రటరీ ఆఫ్ కమీషనర్ వారి సమక్షంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ నందు చర్చలు జరిగాయని. ఇందులో వచ్చిన పలు డిమాండ్ల పై సిసిఎల్ఏ సిఫార్సులు చేస్తూ ప్రభుత్వ పరిశీలనకు పంపడంతోనే డిఎ సాధ్యమైందని అన్నారు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో విఆర్ఏ లకు కరువు భత్యం క్రింద డిఎ ?1000 రూ. ఇవ్వాలని తాము ప్రస్తావించినట్లు ఆయన తెలిపారు. కానీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల రీత్యా ప్రభుత్వం స్పందించి ?500 రు. డిఎ అమలుకు ఉత్తర్వులు చేస్తూ మంత్రి బొత్స సత్యనారాయణ సారథ్యంలో 2024 ఫిబ్రవరి నెల నుండి అమలులోకి వస్తుంది జీ.ఓ ఇచ్చారు. ఇందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ ఆమోదముద్ర వేస్తూ విఆర్ఏలకు ప్రతి నెల వేతనంతో కలిపి డిఎ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి , సిసిఎల్ఏ చీఫ్ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్. రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ సి వి. రావత్ కు ధన్యవాదాలు తెలిపారు, మిగిలిన డిమాండ్లు అయిన పే స్కేల్ నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయటం, ప్రమోషన్లు విషయం పై కూడా ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు

# ఎయిడ్స్ మహమ్మారిని సమిష్టి కృషితో తరిమికొడదాం : మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి మండల కేంద్రంలో శనివారం తంబళ్లపల్లె క్రాస్ రోడ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నటరాజ కళాజాత బృందంతో హెచ్ఐవి/ ఎయిడ్స్ పై వీధి నాటకం ప్రదర్శించారు. ప్రజల జీవితాలకు ప్రాణాంతకంగా నిలిచిన ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుండి సమిష్టి కృషితో తరిమి కొడదామని తంబళ్లపల్లె మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. . ఈ సందర్భంగా ఐ సి టి సి కౌన్సిలర్ చంద్ర మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పై వివక్షత చూపకుండా సమాజంలో కలిసిమెలిసి జీవించడానికి సహకరించాలన్నారు. హెచ్ఐవి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గురించి, కండోమ్ యొక్క ఉపయోగం, ఎయిడ్స్ యాక్ట్ 2017, ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో నటరాజ కళాజాత బృందం పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్టీఫెన్, ఎల్టి బాలాజీ, కృషి సంస్థ ప్రాజెక్ట్ ఎంఈ జగదీష్, ఓ ఆర్ డబ్ల్యు లు సావిత్రి, కళావతి, పిఈలు నాగరాణి, రెడ్డి ప్యారి ప్రజలు పాల్గొన్నారు.

# సతీష్ రెడ్డికి వైఎస్సార్సీపీలోకీ ఆహ్వానం

## – సిఎం, ఎంపి ఆదేశాల ప్రకారం సతీష్ రెడ్డిని కలిశాము

## – ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు



**వేంపల్లె మేజర్న్యూస్:** శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డిని వైఎస్సార్సీపీలోకి చేరేందుకు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, కడప మేయర్ సురేష్ బాబు కలిసి ఆహ్వానించారు. శనివారం వేంపల్లెలోని సతీష్ రెడ్డి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొద్ది సేపటికి వరకు చర్చలు జరిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్, ఎంపి అవినాష్ ల ఆదేశాల ప్రకారం సతీష్ రెడ్డిని కలిసినట్లు చెప్పారు. గత 30 ఏళ్ల నుంచి టిడిపిలో ఉంటూ వైఎస్ కుటుంబంతో సతీష్ రెడ్డి పోరాడిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఇలాంటి వ్యక్తి పార్టీలోకి ఎంతో అవసరమని స్వయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీలోకి సతీష్ రెడ్డిని ఆహ్వానించమన్నారు. ప్రాంతాభివృద్ధి కోసం పార్టీలోకి వస్తే మరింత అభివృద్ధి చేసేందుకు ఉంటుందన్నారు. సతీష్ రెడ్డితో చర్చించగా మూడు రోజుల్లో కార్యకర్తలతో చర్చించి తన నిర్ణయం తీసుకొంటారన్నారు. సిఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం సతీష్ రెడ్డికి సముచిత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. సతీష్ రెడ్డి ప్రజల్లో ఉత్సాహంగా, గౌరవంగా తిరిగే విధంగా చూస్తామని, గౌరవ స్థానం ఇవ్వడం జరుగుతుందన్నారు. సిఎం ఇష్టపడి పిలిచినాడు అంటూ ఆయన వ్యక్తిత్వం బాగుంటేనే పార్టీలోకి పిలవడం జరిగిందన్నారు. దివంగత నేత వ్కైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికి కూడ చిరస్థాయిలో నిలిచాయన్నారు. వైఎస్ఆర్ తనయుడు సిఎం జగన్ మరో అడుగు ముందుకు వేసి రాష్ట్రంలో సుపరి పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి పేదవాడు కూడా సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో నాడు – నేడు కింద పాఠశాలల ఆధునీకరణ, అమ్మవడి, రుచికరమైన మధ్యాహ్న భోజనం, విద్యా సామాగ్రిని అందించి డిజిటల్ ఇంగ్లీషు మీడియం బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గిరిధర్ రెడ్డి, సతీష్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

# ర్యాండమైజేషన్ ట్రయల్ రన్..

## డ్రైరన్ లో భాగంగా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు ర్యాండమైజేషన్ ద్వారా విధుల కేటాయింపు

**కడప, మేజర్న్యూస్:** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఆర్.ఓ.లు (రిటర్నింగ్ అధికారులు), ఏఆర్వోలకు ర్యాండమైజేషన్ ప్రకారం ఆయా నియోజకవర్గాలు, మండలాల పోలింగ్ స్టేషన్లకు లోకేషన్ల వారీగా విధులను కేటాయించే ట్రయిల్ రాన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు నిర్వహించారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల ప్రకారం శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి. కేంద్రంలో ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన మొదటి, రెండవ దశలలో ట్రయిల్ రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. జేసీ జి.గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్ఓలు, ఏఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# బైండోవర్ పేరుతో ఎస్సై వేదింపులు

## భూముల విషయంలో ఎస్ఐకి సంబంధం ఏమిటి – ఎస్పీ కి ఫిర్యాదు చేయనున్న బాధితులు – ఎస్సైను వెంటనే సస్పెండ్ చేయాలి బాధితుల ఆరోపణ

**వీరబల్లి మేజర్ న్యూస్ :** వీరబల్లి మండలం లో ఎస్సై గా పనిచేస్తున్న చంద్రమోహన్ భూములు పంచాయితీ పేరుతో స్టేషన్ లోకి పిలిపించుకొని అన్యాయంగా బైండోవర్ కేసులతో భయపెట్టి కొట్టడం వలన కమ్మపల్లికి చెందిన రాయ శేసన్న అనే వ్యక్తి వస్మైల్ పోలీస్ స్టేషన్లో తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు . రమేష్, శేష, బాలాజీ అనే వ్యక్తులు అన్నదమ్మలు. వీరిలో రమేష్ అనే వ్యక్తి కంప్లైంట్ఇవ్వడంతోబాలాజీని, శేష ను స్టేషన్ లోకి పిలిపించుకొని శేషను విపరీతంగా కొట్టడంతో శేష వస్మైలు తాగడం జరిగింది. అని బాధితుడు వాపో యారు అదేవిధంగా భూముల విషయంలో ఎస్ఐకి ఏ సంబంధం ఉందని మండలంలో భూ విషయాలపై పంచాయతీలుచేసుకుంటున్నారనిభూ విషయాలపై ఒక తాసిల్దారికే అనుమతి ఉందని మండలంలో పెండింగ్లో ఉన్న భూములు కూడా పంచాయతీలుచేసివారిపై బైండోవర్ కేసులు అన్యాయంగా అక్ర మంగా కేసులో పెడుతున్నారన్నారు ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేస్తామనిబాధితులువాపోయారు అదేవిధంగా ఈఎస్ఐ చంద్రమోహన్నుసంబంధితఅధికారులుతక్షణమే చర్యలు తీసుకొని ఈఎస్ఐను సస్పెండ్ చేయాలని బాధితులు వాపోతున్నారు ఎస్సై వేదింపులునుండిమమ్మల్నిరక్షించాలనిబాధితులు వాపోతున్నారు



# రసాభాసగా సర్వసభ్య సమావేశం

## సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్‌ను నిలదీసిన అధికార పార్టీ సర్పంచ్‌లు




**అట్లూరు , మేజర్ న్యూస్**: అట్లూరు మండలం లోని స్థానిక శ్రీ శక్తి భవన్లో శనివారం మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, ఎంపీడీవో హామానుల్లా ల అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం రసభాస గా జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలు సభలో చదివి వినిపించారు వివిధ శాఖల వారీగా వారి అజెండాలను సమావేశంలో అధికారులకు , ప్రజాప్రతినిధులకు తెలియపరిచారు. ఈ సమావేశంలో రెవెన్యూ అంశం రాగానే డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్ మాట్లాడుతుండగా కొండూరు సర్పంచ్ సుధా, కామ సముద్రం సర్పంచ్ ఆర్ వెంకట సుబ్బారెడ్డి లు కలుగజేసుకొని ప్రభుత్వం డీకేటి భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేక జీవో తెచ్చిన విషయం తెలిసిందే వాటి విధి విధానాలు డీకేటి పట్టాదారు లబ్ధిదారుడికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతులకు ప్రభుత్వం అర్హత కలిగిన భూములను క్రమబద్ధీకరించే విషయంలో అధికార పార్టీ కోసమేనా ప్రజలందరికీ సమానంగా పార్టీలకు అతీతంగా క్రమబద్ధీకరణ చేయరా అని కొందరు అధికార పార్టీ సర్పంచులు డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్ ను మండల సమావేశంలో నిలదీశారు అర్హత కలిగిన భూముల క్రమబద్ధీకరణ విషయమై పార్టీలకుఅతీతంగా అందరికీ సమానంగా అర్హులకు న్యాయం జరిగే విధంగా చూడాలని డిప్యూటీ తాసిల్దార్ కు సూచించారు. అనంతరం అధికార పార్టీ సర్పంచ్ క్రమబద్ధీకరణ విషయాలపై డిప్యూటీ తాసిల్దార్ ను నిలదీయడంతో అందరికీ ఒక ఇంత ఆశ్చర్యాన్ని కలిగించింది. అనంతరం మాడపూరు, కొండూరు సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు లేకపోవడంతో సచివాలయాల ద్వారా ప్రజలకు ఏ విధమైన సేవలు అందుతాయని ప్రభుత్వం సచివాలయాలను ఎందుకు నిర్మించిందని, అలాగే మాడపూరు పంచాయతీలో ఉన్న గ్రామ సచివాలయానికి ప్రజలు ఏదైనా అవసర నిమిత్తం వెళ్ళినప్పుడు సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏ పనులు కూడా సక్రమంగా చేయటం లేదని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని , ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కామసముద్రం సర్పంచ్ ఆర్ వి సుబ్బారెడ్డి అధికారులకు తెలిపారు కార్యక్రమంలో జడ్పిటిసి నర్సమ్మ, మండల వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, ఏఈలు విజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, సత్తిబాబు, ఎంపీటీసీలు లక్ష్మీదేవి,నిర్మల,చిన్న, సర్పంచులు, గంగమ్మ,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.